తెలంగాణ **TELANGANA MUCHATLU**

# ముచ్చట్లు

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | ఆదివారం-27- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 61 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


# ఇదేం సృష్టి... తండ్రినే మార్చేశారుగా!



- సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో ఘోర తప్పిదం
- వేరొక వ్యక్తి వీర్యంతో ఐవీఎఫ్
- డీఎన్ఏ టెస్ట్ తో నిజం బట్టబయలు
- పోలీసులకు ఓ మహిళ పిర్యాదు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**సికింద్రాబాద్,తెలంగాణ ముచ్చట్లు:** సికింద్రాబాద్‌లోని టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో పోలీసులు శనివారం తనిఖీలు నిర్వహించారు. పిల్లల కోసం టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను ఓ మహిళ ఆశ్రయించారు. తన భర్త వీర్య కణాలతో సంతానం కలిగించాలని ఆమె కోరారు. వేరే వారి వీర్యకణాలతో సంతానం కలిగించారు వైద్యురాలు. అనుమానం వచ్చి డీఎన్ఏ టెస్ట్ చేయించారు దంపతులు. కడుపులో ఉన్న శిశువు డీఎన్ఏ వేరే వారిదిగా తేలడంతో పోలీసులను ఆశ్రయించారు దంపతులు. వారి ఫిర్యాదు మేరకు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాగా, టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వచ్చిన దంపతులకు మగ బిడ్డ జన్మించింది. బిడ్డ ఎదుగుతున్న కొద్దీ అనారోగ్య సమస్యలు వచ్చాయి. కొన్ని రోజుల క్రితమే పుట్టిన బాబుకి కేన్సర్ అని తేలడంతో దంపతులు షాక్‌కి గురయ్యారు.

ఈ విషయం తెలియడంతో వెంటనే మరో డాక్టర్‌ను కలిశారు దంపతులు. డీఎన్ఏ టెస్ట్ చేయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

మిగతా 2లో

## సిద్ధాంతాలతో కూడిన రాజకీయాలే దేశ
# భవిష్యత్తుకు భద్రమ్
### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:** దేశ రాజకీయాల్లో ధన ప్రభావం పెరుగుతుండటమే ప్రజాస్వామిక వ్యవస్థకు ప్రధాన ప్రమాదంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. విలువలపై ఆధారపడిన సిద్ధాంతపరమైన రాజకీయాలే ప్రజాస్వామ్యాన్ని బలపరచగలవని స్పష్టం చేశారు.

జనప్రియ పార్లమెంటేరియన్ జైపాల్ రెడ్డి స్మారకంగా క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ, ఐసీఎఫ్ఏఐ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రసిద్ధ రచయిత మోహన్ గురుస్వామికి 'జైపాల్ రెడ్డి స్మారక పురస్కారం'ను సీఎం చేతుల మీదుగా ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "జైపాల్ రెడ్డి దేశ రాజకీయాల్లో సిద్ధాంతాలకు నిలువెత్తు నిదర్శనం. విద్యార్థి నాయకుడిగా మొదలుపెట్టి కేంద్ర మంత్రిగా సుదీర్ఘకాలం దేశానికి సేవలందించారు. పెట్రోలియం శాఖ, సమాచార శాఖ మంత్రిగా కీలకమైన చట్టాలు తీసుకొచ్చి ప్రజాస్వామ్య బలానికి దోహదపడ్డారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన చూపిన చొరవ మరచిపోలేనిది."

మిగతా 2లో



## దేశంలో ఎక్కడ జరగని కుమ్మక్కు రాజకీయం తెలంగాణలో కొనసాగుతోంది
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు** తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ మరియు కేంద్రంలో ఉన్న బీజేపీ మధ్య కుమ్మక్కు రాజకీయాలు బహిర్గతమవుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిదికి ₹1137 కోట్ల అమృత్ ప్రాజెక్టు కాంట్రాక్టు, అదే సమయంలో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ₹1660 కోట్ల రోడ్ కాంట్రాక్టు మంజూరు చేయడం దుశాసన పాలనకు నిదర్శనమని కేటీఆర్ ఆరోపించారు.

మిగతా 2లో

## వరంగల్ సమగ్రాభివృద్ధే ప్రభుత్వ సంకల్పం

- 4170 కోట్ల రూపాయలతో భవిష్యత్ లక్ష్యాలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, మామునూరు విమానాశ్రయం అభివృద్ధి,
- మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి ఆలయ పునర్నిర్మాణం పై సమీక్ష



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:** చారిత్రాత్మక ప్రాధాన్యమున్న వరంగల్ నగరాన్ని భవిష్యత్తులో రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేసింది. ఈ దిశగా నగర సమగ్రాభివృద్ధికి అనేక ప్రాధాన్య ప్రాజెక్టులు చేపడుతున్నట్టు అధికారులు తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేంపల్లి నరేందర్ రెడ్డి అధ్యక్షతన, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు,

మిగతా 2లో



## బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేస్తానన్నది
# కేటీఆరే
### బీజేపీ ఎంపీ సీఎం రమేష్ సంచలన ఆరోపణ


**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బీజేపీ రాజ్యసభ సభ్యుడు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తీవ్ర విమర్శలు చేశారు. కవిత జైలులో ఉన్న సమయంలో కేటీఆర్ తన ఇంటికి వచ్చి, ఈడీ, సీబీఐ కేసుల నుంచి బయటపడేందుకు సహాయం కోరినట్లు ఆయన ఆరోపించారు. అప్పట్లో కేటీఆర్ తానే స్వయంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తానని చెప్పారని తెలిపారు.

మిగతా 2లో



## ఇకపై ఆ అవసరం లేకుండానే పింఛన్ డబ్బులు..

- పెన్షన్లపై ఆధారపడుతున్న వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు
- ఫింగర్‌ప్రింట్ సమస్యలతో పెన్షన్ పొందడంలో ఇబ్బందులు
- పెన్షన్ పంపిణీలో అవకతవకలు – కొత్త విధానానికి శ్రీకారం
- ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ద్వారా పెన్షన్ పంపిణీ విధానం



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు** తెలంగాణలో పెన్షన్లపై ఆధారపడి జీవిస్తున్నవారు చాలా మంది ఉన్నారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు ఆసరాగా నిలుస్తున్నాయి. రాష్ట్రంలో సుమారు 44లక్షల మంది పెన్షన్లను అందుకుంటున్నారు. అయితే చాలా మంది పింఛన్ తీసుకునే సమయంలో పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఫింగర్ ప్రింట్స్ రాక చాలా మంది వృద్ధులు పెన్షన్స్ తీసుకోలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. దీన్ని ఆసరాగా చేసుకుని పలుచోట్ల అవకతవకలు చోటుచేసుకున్న ఘటనలు లేకపోలేదు.

మిగతా 3లో

## లీడర్ అంటే ఎవరూ ఆకాశం నుంచి ఊడిపడరు

- లీడర్ అంటే కేవలం సర్పంచ్, ఎమ్మెల్యే, ఎంపీ, సీఎం మాత్రమే కాదు
- సమాజంలో తొలి లీడర్ ఇంట్లో ఇల్లాలు

2లో




## నన్ను కాపాడండీ ప్లీజ్' అంటూ ఇంజినీరింగ్ విద్యార్థిని ఆర్తనాదం

- బైక్‌పై వెళ్తున్న తండ్రి కుమార్తెను ఢీకొన్న ట్యాంకర్
- షాద్‌నగర్ రోడ్డు ప్రమాదంలో తండ్రి మచ్చేందర్, కుమార్తె మైత్రి మృతి
- పోలీసుల అదుపులో ట్యాంకర్ డ్రైవర్

2లో




ఆదివారం-27- జూలై 2025

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఇదేం సృష్టి... తండ్రినే మార్చేశారుగా!

(మొదటి పేజీ తరువాయి)



అయితే తొమ్మిదేళ్ల క్రితం సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను సీజ్ చేశారు. అక్రమంగా అనుమతులు పొంది.. మళ్లీ నిర్వహిస్తున్నారు డాక్టర్ నమ్రత. రెండు గంటలుగా రెవెన్యూ, పోలీస్, వైద్య శాఖల ఉన్నతాధికారులు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో తనిఖీలు చేస్తున్నారు. అక్రమంగా పెద్దఎత్తున వీర్యం నిల్వలు ఉన్నట్లు గుర్తించారు పోలీసులు. కొంతమంది యువకులకు డబ్బు ఆశ చూపించి వీర్యం సేకరిస్తున్నారని అధికారులు గుర్తించారు. ఎవరైనా దంపతులు టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వస్తేనే.. విజయవాడ నుంచి డాక్టర్ నమ్రత వస్తున్నారు. నమ్రతను విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకువచ్చి విచారణ చేస్తున్నారు. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.

# దేశంలో ఎక్కడ జరగని కుమ్మక్కు రాజకీయం తెలంగాణలో కొనసాగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

ఈ రెండు భారీ కాంట్రాక్టుల వెనక ఒకరినొకరు ఆదుకునే రాజకీయ కుట్ర ఉందని, ఈ నిజాలను బహిర్గతం చేసిన తామిని లక్ష్యంగా చేసుకొని ఇద్దరూ పరస్పరం విమర్శలు చేసుకుంటూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.



"లేని ఫ్యూచర్ సిటీకి రోడ్డు కట్టుతామంటూ 1660 కోట్ల కాంట్రాక్టు ఇచ్చారు. హెచ్సీయూ భూములను తాకట్టు పెట్టి 10 వేల కోట్ల స్కాం చేసిన దొంగలకు రోడ్డు పేరిట రివార్డు ఇచ్చారు. నేను అప్పుడే చెప్పిన దొంగతనాలు ఇప్పుడు రుజువవుతున్నాయి. ఈ స్కాంలపై ప్రజల దృష్టిని మళ్లించేందుకు బీజేపీలో విలీనం అనే పసలేని విషయాన్ని తెరపైకి తెస్తున్నారు," అని విమర్శించారు. రూల్స్‌ను అతిక్రమించి, ముందే నిర్ణయించుకున్న వ్యక్తులకు కాంట్రాక్టులు కట్టబెట్టడంలో సీఎం రేవంత్ రెడ్డికి అనుభవముందని, ఆయన సహకరించినందుకే బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు భారీ కాంట్రాక్టు దక్కిందని ఆరోపించారు.

ఈ నేపథ్యంలో కేటీఆర్ ఓ సవాల్ విసిరారు "హెచ్ సియూ 10 వేల కోట్ల స్కాం, 1660 కోట్ల రోడ్ కాంట్రాక్టు స్కాం... ఈ రెండింటిపైనా ఓ బహిరంగ చర్చకు సిద్ధమా?" తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం ఏర్పడిన పార్టీగా బీఆర్ఎస్ తమ పాత్రను గుర్తు చేస్తూ, "ఏ పార్టీలో విలీనమయ్యే ప్రసక్తే లేదు" అని స్పష్టం చేసింది. కాంగ్రెస్,బీజేపీలు కలిసి చేసే కుట్రలను ప్రజలు గుర్తించి తగిన సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు.

# బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేస్తానన్నది కేటీఆరే

(మొదటి పేజీ తరువాయి)

"బీజేపీలోకి విలీనం చేస్తాను, పొత్తుకు సిద్ధం" అని కేటీఆర్ చెప్పినట్లు రమేష్ వెల్లడించారు. ఈ విషయాన్ని ధృవీకరించే సీసీటీవీ ఫుటేజీ కూడా తమ వద్ద ఉందని పేర్కొన్నారు. "ఈ ఆరోపణలపై కేటీఆర్ బహిరంగంగా స్పందించాలి. నిజమైతే అంగీకరించాలి, కాదనుకుంటే తాను అప్పుడు ఎందుకు వచ్చారో చెప్పాలి," అని రమేష్ డిమాండ్ చేశారు.

ఇక ఇటీవల కేటీఆర్ తీరుపై కూడా ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీజేపీ,టీడీపీ పొత్తు గురించి వస్తున్న సంకేతాలతో బీఆర్ఎస్ భయపడుతోందని, అందుకే కేటీఆర్ అడ్డగోలు ఆరోపణలకు దిగుతున్నారని ఆరోపించారు. "తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న లోన్లకు నాతో సంబంధమేంటి? నన్నెందుకు లాగుతున్నారు?" అంటూ ప్రశ్నించారు. కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేసినందుకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు.



# నన్ను కాపాడండీ ప్లీజ్' అంటూ ఇంజినీరింగ్ విద్యార్థిని ఆర్తనాదం

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు

కాపాడమని కళ్లముందే వేడుకుంది. మృత్యువుతో పోరాడుతూ ఆర్తనాదాలు చేసింది. చివరకు తండ్రీతో పాటు ప్రాణాలు విడిచింది ఆ యువతి. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంగా తండ్రీ కుమార్తె మృతి చెందడం ప్రతి ఒక్కరిని కలచివేసింది. తండ్రితో కలిసి బైక్‌పై కళాశాలకు వెళ్లి ఇద్దరు తిరిగిరాని లోకాలకు తరలివెళ్లడం ఆ కుటుంబంలో తీరని విషాదం నింపింది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదం తండ్రీ కూతురు దుర్మరణం పాలయ్యారు. ఓ ట్యాంకర్ లారీ నిర్లక్ష్యంగా బైక్‌ను ఢీకొట్టడంతో మచ్చేందర్ అతని కూమార్తె బీటెక్ చదువుతున్న మైత్రి ప్రాణాలు విడిచారు. రోడ్డు ప్రమాదం జరగగానే మైత్రి తన ఫోన్‌ను అక్కడే ఉంటున్న ఓ వ్యక్తికి ఇచ్చి తన వాళ్లకు ఫోన్ చేయాలని ప్రాధేయపడడం అక్కడ కన్నీరు పెట్టించింది. కాపాడండి అంటూ మైత్రి చేసిన ఆర్తనాదాలు స్థానికులను కంటతడి పెట్టించాయి. లారీ డ్రైవర్ ప్రస్తుతం షాద్‌నగర్ పోలీసుల అదుపులో ఉన్నారు. మచ్చేందర్ తన కూతురు మైత్రిని శంషాబాద్ వర్ధమాన్ కాలేజీకి పంపించేందుకు బస్ స్టేషన్ వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది.





` మృతి చెందిన తండ్రి కుమార్తె, మృతి చెందిన తండ్రి కుమార్తె

లారీ చక్రాల కింద ఇరుక్కుపోయిన మైత్రి : శంషాబాద్ పరిధిలోని షాపూర్ గ్రామానికి చెందిన మచ్చేందర్ కొన్నేళ్ల క్రితం షాద్ నగర్‌కు వచ్చి ఫరూక్ నగర్ పరిధిలో గల శ్రీనివాస కాలనీలో నివాసం ఉంటున్నాడు. పాతికేళ్లుగా ఇక్కడే ఉండి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఆయన కూతురు మైత్రి శంషాబాద్ వర్ధమాన్ కాలేజీలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతోంది. శనివారం కళాశాలకు వెళ్లేందుకు ఆమె సిద్ధం కాగా బైక్ మీద ఎక్కించుకుని మచ్చేందర్ బస్టాండ్‌కు బయలుదేరారు. పట్టణ కూడలి నుంచి బస్టాండ్‌కు వాహనాన్ని మలుపుతుండగా మహబూబ్‌నగర్ వైపు నుంచి వచ్చిన ట్యాంకర్ వాహనాన్ని ఢీ కొట్టింది. ప్రమాదంలో మచ్చేందర్ ఒకవైపునకు పడిపోగా కూతురు లారీ చక్రాల కింద ఇరుక్కుపోయింది.

మైత్రిని బతికించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు : కాసేపు కొనప్రాణంతో కొట్టుమిట్టాడిన ఇద్దరూ తమరు కాపాడాలంటూ స్థానికులను వేడుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అతి కష్టం మీద తన మొబైల్‌ను సమీపంలో ఉన్న ఓ వ్యక్తికి ఇచ్చి కుటుంబ సభ్యులకు ఫోన్ చేయాలని ప్రాథేయపడటం అక్కడి వారిని కన్నీరు పెట్టించింది. అదే సమయంలో స్నేహితురాలి నుంచి మైత్రికి ఫోన్లు రావడంతో స్థానికులు ప్రమాదం విషయం చెప్పి ఆమె బంధువులకు సమాచారం అందేలా చేశారు. మైత్రిని బతికించుకునేందుకు స్థానికులతో పాటు ఆరోగ్య సిబ్బంది విశ్వ ప్రయత్నాలు చేశారు. వాహనంలో వారిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నంలో ఉండగానే ఇద్దరు అక్కడికక్కడే కన్నుమూశారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.









# సిద్ధాంతాలతో కూడిన రాజకీయాలే దేశ భవిష్యత్తుకు భద్రమ్

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటి రాజకీయాలు విలువలమీద కాకుండా వేగంగా డెలివరీ చేసే 'స్విగ్గీ పాలిటిక్స్'వైపు వెళ్తుండటాన్ని ఆయన విమర్శించారు. "సిద్ధాంతాల కోసం పనిచేసే నాయకులు తగ్గిపోతున్నారు. కార్యకర్తల స్థానంలో వాలంటీర్స్ వస్తున్నారు. ఇది దేశ భవిష్యత్తుకు ప్రమాదకరం," అని అన్నారు.

జైపాల్ రెడ్డి, పీవీ నరసింహారావు లాంటి నాయకులు తెలంగాణకు మాత్రమే కాకుండా దేశానికి గౌరవం తీసుకొచ్చారని, వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకంగా ముందుకు నడిపే ప్రభుత్వమే ప్రజల ఆకాంక్షల నెరవేర్చగలదన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు డా. సస్మిత్ పాత్ర, క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడు ప్రొఫెసర్ పురుశోత్తం రెడ్డి, ఐసీఎఫ్ఏఐ చైర్‌పర్సన్ యశస్వీ శోభారాణి, వైస్ చాన్సలర్ ఎల్ఎస్. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సమగ్రాభివృద్ధే ప్రభుత్వ సంకల్పం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాకలెక్టర్లు, ఎస్పీలతో కలిసి వరంగల్ అభివృద్ధి ప్రణాళికపై సమీక్ష నిర్వహించారు.

**విశాల ప్రణాళికలు,కీలక అంశాలు:**

వరంగల్ నగరానికి 2057 నాటికి అంచనా వేసిన జనాభా మేరకు, ₹4170 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు తెలిపారు. మామునూరు విమానాశ్రయం నిర్మాణం వరంగల్ ప్రజల దీర్ఘకాలక లక్ష్యం. ఇందుకోసం అవసరమైన భూసేకరణ కోసం ప్రభుత్వం ఇప్పటికే ₹205 కోట్లు గ్రీన్‌చానెల్ ద్వారా విడుదల చేసింది.కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు సంబంధించి, ఆర్&ఆర్ ప్యాకేజీ కింద 1398 లబ్ధిదారులను గుర్తించి, వారికోసం రాజీవ్ గాంధీ టౌన్‌షిప్‌లో 863 ప్లాట్లను కేటాయించారు.సెప్టెంబర్ నాటికి టౌన్‌షిప్‌లో మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలని లక్ష్యంగా అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో వెటర్నరీ ఆసుపత్రి, ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాల నిర్మాణం ఉన్నాయి. టెక్స్‌టైల్ పార్క్‌లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.భద్రకాళి దేవస్థాన అభివృద్ధి కింద మాడ వీధులు, కళ్యాణ మండపం, పూజారి నివాస భవనాలు, విద్యుత్ అలంకరణ పనులు దసరా నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియం కోసం అవసరమైన స్థలాన్ని గుర్తించారు.



**డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ ప్రోత్సాహం**

అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పూర్తి చేసుకునేందుకు అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం ఒక్కొక్కరికి ₹5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తోంది. ఈ ప్రక్రియను వచ్చే నెల 15వ తేదీ లోగా పూర్తి చేయాలని నిర్ణయించారు.

ఇండ్లకు సంబంధించిన అభ్యర్థనలు, దరఖాస్తులను పరిశీలించి, ఇసుక, బిల్లుల చెల్లింపులు, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. శ్రావణ మాసం సందర్భంగా త్వరలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు ప్రారంభం కానున్నాయి.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ఫిర్యాదులు, సందేహాలు పరిష్కరించేందుకు హైదరాబాదు హౌసింగ్ కార్యాలయంలో ప్రత్యేకంగా టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేయనున్నారు.

**ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా అధికారులు పని చేయాలి**

ప్రభుత్వ ప్రణాళికలు ప్రజల వరకు చేరాలంటే, అధికారులు ప్రతిబద్ధతతో పని చేయాల్సిన అవసరం ఉందని సమీక్షలో స్పష్టం చేశారు. రేషన్ కార్డుల పంపిణీ, మౌలిక వసతుల కల్పన వంటి కార్యక్రమాలను శాసన సభ్యుల భాగస్వామ్యంతో ప్రతి మండలంలో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

# లీడర్ అంటే ఎవరూ ఆకాశం నుంచి ఊడిపడరు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు

తెలంగాణ జాగృతి సంస్థ తెలంగాణలో చురుకైన నాయకత్వాన్ని తీర్చిదిద్దుతుందని, తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నామని జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో "లీడర్" పేరిట నిర్వహించిన రాజకీయ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలకోపన్యాసం చేశారు. కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని, ఎప్పుడు కూడా కొత్తగా, నవీనంగా ఉంటేనే సంస్థలు బ్రతుకుతాయని వివరించారు. లీడర్ అంటే కేవలం సర్పంచ్, ఎమ్మెల్యే, ఎంపీ, సీఎం మాత్రమే కాదని, ఈ సమాజంలో తొలి లీడర్ ఇంట్లో ఇల్లాలు అని తెలిపారు. "లీడర్ అంటే ఎవరో ఆకాశం నుంచి ఊడిపడరు. తల్లి గర్భంలో నుంచి ఎవరూ కూడా నాయకత్వ లక్షణాలతో పుట్టరు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందుకెళ్లేవాడే నాయకుడు అవుతాడు తప్పా మూస పద్ధతిలో కొనసాగేవాడు నాయకుడు కాడు" అని వ్యాఖ్యానించారు. తోటివారి గోప్యతను, మర్యాదను కాపాడకుండా ఏది పడితే అది మాట్లాడడం ట్రెండ్ గా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకు యూట్యూబర్ల అండ కూడా బాగా ఉందని, ఎవరెక్కువ తిడితే వారికి అన్ని వ్యూస్ ఎక్కువ వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జాగృతి నాయకులు తిట్టకుండా పదునైన విమర్శ చేయడం నేర్చుకోండని సూచించారు. తిట్లకు దిగజారామంటే విషయం లేదని అర్థమని, పకోడిని తిడుతున్నారంటే కంటెంట్ లేనట్లు అర్థమని పేర్కొన్నారు. "మహాత్మా గాంధీ ఎప్పుడూ ఎమ్మెల్యే, ఎంపీగా లేరు.. కానీ ఇవాళటికీ అందరం గాంధీని గుర్తు చేసుకుంటామని చెప్పారు. తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరికి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉంది. శతృవు ఒక చెంపపై కొడితే మరో చెంపు చూపించమని గాంధీ అంటారనీ ,కానీ మనం శతృవు దెబ్బ కొట్టకుండా చూసుకోవాలి., మన ఆలోచనే ఆయుధం కావాలి" అని వ్యాఖ్యానించారు. సామాజిక స్పృహ కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ 11వ స్థానంలో ఉందని ఒక సర్వేలో తేలిందని ప్రస్తావించారు. సాంస్కృతిక నేపథ్యం లేకుండా ఏ జాతి కూడా మనుగడ సాధించలేదని, సాంస్కృతిక నేపథ్యం లేని జాతి పునాది లేకుండా కట్టిన బిల్డింగ్ లాంటిదని వివరించారు. తెలంగాణ జాతికి అద్భుతమైన సాంస్కృతిక నేపథ్యం ఉందని తెలిపిన ఎమ్మెల్సీ కవిత దాన్ని పరిరక్షించడమే మన ఆలోచనగా తెలంగాణ జాగృతి పని చేస్తూ వచ్చిందని స్పష్టం చేశారు. గత 19 ఏళ్లలో మన భాష, యాస, కట్టు, బొట్టు, బతుకమ్మ, బోనం వంటి వాటి గురించి కొట్లాడిరదని, తెలంగాణ ఉద్యమకాలంలో యాసను అవహేళన చేసిన ఒక వ్యక్తికి నంది అవార్డును ఇవ్వాన్ని నిరసించిన ఒకే ఒక సంస్థ తెలంగాణ జాగృతి అని, తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్న ఆంధ్రా సినిమాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చిన ఏకైక సంస్థ తెలంగాణ జాగృతి అని వివరించారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యక్తులైనా సరై, ఎంత పెద్ద మాధ్యమమైనా ఎదురొడ్డి నిలిచిన సంస్థ తెలంగాణ జాగృతి అని తేల్చిచెప్పారు. తెలంగాణ రాకముందు రాష్ట్రం కోసం కొట్లాడాము. వచ్చిన తర్వాత ప్రజల అభివృద్ధి కోసం పనిచేశామని, యువతలో నైపుణ్యాభివృద్ధి కోసం స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తెలంగాణకు నష్టం జరుగుతుంటే తెలంగాణ జాగృతి ఊరుకోబోదని, తెలంగాణకు నష్టం చేసే బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ జాగృతి ఆపి తీరుతుందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు.



# ఇకపై ఆ అవసరం లేకుండానే పింఛన్ డబ్బులు..

(మొదటి పేజీ తరువాయి)




ఈ సమస్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని తీసుకొచ్చింది. చాలా మంది వృద్ధుల వేళ్ల రేఖలు పోవడం వల్ల ఫింగర్ ప్రింట్స్ సరిగ్గా రావడం లేదు. అందుకే ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని అమలు చేయనుంది. తొలిదశలో పోస్టాఫిసుల్లో పెన్షన్లు తీసుకునే 23లక్షల మందికి దీన్ని అమలు చేయనున్నారు. బ్యాంకుల్లో పెన్షన్లు తీసుకుంటున్న 21 లక్షల మంది మాత్రమే పాత విధానంలోనే పింఛన్లు తీసుకోవాల్సి ఉంటుంది. ఫేషియల్ రికగ్నిషన్ విధానానికి సంబంధించి ప్రభుత్వం ఒక యాప్‌ను తెచ్చింది. పోస్ట్ మాస్టర్లు, పంచాయతీ సెక్రటరీలు, బిల్ కలెక్టర్లకు దీనిపై ట్రైనింగ్ కూడా ఇచ్చింది. అంతేకాకుండా పోస్ట్ మాస్టర్లకు కొత్త ఫోన్లను అందించనుంది. పోస్టాఫీస్‌లో పెన్షన్ తీసుకోవడానికి వెళ్లిన వారి ఫొటో తీసి.. ఆధార్‌తో చెక్ చేసి.. యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఆ తర్వాత వారికి పెన్షన్ అందించారు. ఎవరికైన ఫొటో తీయలేని పరిస్థితి ఉంటే బయోమెట్రిక్ ద్వారా పెన్షన్ ఇస్తారు. ఫొటో, బయోమెట్రిక్ రాని వారికి పంచాయతీ కార్యదర్శుల ఫింగర్ ప్రింట్‌తో డబ్బులు అందజేస్తారు.

# ఆకట్టుకుంటున్న సాలేగూడ వాటర్ ఫాల్స్

కాసిపేట, (తెలంగాణ ముచ్చట్లు) తెలంగాణలో ప్రకృతి అందాలకు కొదువే లేదు. అంతరంగ, పల్లగట్టు, కుంటాల, బొడకుండ, బోగత తదితర జలపాతాలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. వర్షకాలం వచ్చిందంటే ఈ ప్రాంతాలకు పర్యాటకుల తాకిడి మొదలవుతుంది. అదేతరహాలో మంచిర్యాల జిల్లాలోని కాసిపేట మండలం సాలేగూడ వాటర్ ఫాల్స్ అందాలు అదర్స్ అనిపిస్తున్నాయి. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన సాలేగూడ జలపాతం కురుస్తున్న వర్షా లకు పరవళ్లు తొక్కుతుంది. చుట్టూ కొండలు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఆదివాసీ పల్లె దగ్గరలో ప్రకృతి సోయగాల నడుమ ఉన్న వాటర్ ఫాల్స్ ప్రకృతి ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. పర్యాటకులు అక్కడి వచ్చి ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు. కాసిపేట మండలం గట్రావ్ పల్లి పంచాయతీలోని సాలేగూడ గ్రామం నుంచి సుమారు 2 కిలో మీటర్ల దూరంలోని అటవీ ప్రాంతంలో ఈ వాటర్ ఫాల్స్ కనువిందు చేస్తున్నాయి.






# నకిలీ సర్టిఫికెట్ ముఠా అరెస్ట్

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు

నగరంలో నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తున్న ఇద్దరిని శంషాబాద్ పోలీసులు పట్టుకున్నారు. అందిన సమాచారం మేరకు కేపీహెచ్‌బీలోని శ్రీ వ్యాస కన్సల్టెన్సీ పేరుతో నకిలీ బీకాం సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ఆకాసపు హరీష్ , మావూరి మహేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరికి విజయవాడకు చెందిన మోహన్ అనే వ్యక్తి సహాయం చేసినట్లు పోలీసులు వివరించారు. సర్టిఫికెట్ల కోసం డబ్బులు వసూలు చేసి, అసలు ధ్రువపత్రాల్లేకుండానే 46 మందికి నకిలీ సర్టిఫికెట్లు, 24 మంది వీటి ద్వారా విదేశాలకు ప్రయాణం చేశారని పోలీసులు గుర్తించారు. నిందితుల నుంచి 2 మొబైల్ ఫోన్లు, ఒక డెస్క్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. నకిలీ డాక్యుమెంట్ల ఆధారంగా విదేశీ వీసాలు పొందిన అభ్యర్థుల కోసం వివరాలు సేకరిస్తున్నారు. అనంతరం నిందితులను కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# టెన్త్ అర్హతతో ఇంటలిజెన్స్ బ్యూరోలో ఉద్యోగాలకు నోటిఫికేషన్..!

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు




భారత ప్రభుత్వ హోం మంత్రిత్వశాఖకు చెందిన ఇంటలిజెన్స్ బ్యూరో లో ఇటీవల అసిస్టెంట్ సెంట్రల్ ఇంటలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్ 2 ఎగ్జిక్యూటివ్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా భారీగా నియామకాలకు మరో నోటిఫికేషన్ జారీ చేసింది. పదో తరగతి అర్హతతో సెక్యూరిటీ అసిస్టెంట్, ఎగ్జిక్యూటివ్ పోస్టుల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రకటన కింద మొత్తం 4,987 సెక్యూరిటీ అసిస్టెంట్, ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనున్నారు. దేశవ్యాప్తంగా ఇంటలిజెన్స్ బ్యూరోకి అనుబంధంగా ఉన్న 37 బ్రాంచుల్లో ఈ నియామకాలు చేపట్టనున్నారు. వీటిల్లో హైదరాబాద్‌లో 117 పోస్టులు, విజయవాడలో 115 పోస్టులున్నాయి. ఆసక్తి కలిగిన అభ్యర్థులు జులై 26, 2025 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**కేటగిరీల వారీగా పోస్టుల వివరాలు..**

జనరల్ కేటగిరీలో పోస్టుల సంఖ్య: 2,471
ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో పోస్టుల సంఖ్య: 501
ఓబీసీ కేటగిరీలో పోస్టుల సంఖ్య: 1015
ఎస్సీ కేటగిరీలో పోస్టుల సంఖ్య: 574
ఎస్టీ కేటగిరీలో పోస్టుల సంఖ్య: 426

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదో తరగతిలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. సంబంధిత రాష్ట్రానికి చెందిన శాశ్వత నివాసులై ఉండాలి. అభ్యర్థుల వద్ద తప్పనిసరిగా నివాస ధ్రువీకరణ పత్రం సర్టిఫికేట్ ఉండాలి. అలాగే సంబంధిత రాష్ట్రంలో ప్రాంతీయ భాష చదవడం, రాయడం, మాట్లాడడం వచ్చి ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి 17 ఆగస్టు 2025 నాటికి తప్పనిసరిగా 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్ల వరకు వయోపరిమితో సడలింపు ఉంటుంది. ఇంటెలిజెన్స్ పనిలో ఫీల్డ్ అనుభవం ఉంటే ప్రాధాన్యం ఉంటుంది.

ఈ అర్హతలున్న వారు ఆగస్టు 17, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద జనరల్ అభ్యర్థులు రూ.650, ఎస్సీ, ఎస్టీ, మహిళలు, మాజీ సైనికులు రూ.550 ఫీజుగా చెల్లించాలి. ఆన్‌లైన్ ఆబ్జెక్టివ్ టెస్ట్ (టైర్ 1), డిస్క్రిప్టివ్ టెస్ట్ (టైర్ 2), ఇంటర్వ్యూ (టైర్ 3) ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ప్రతిభ కనబరచిన వారికి నెలకు రూ.21,700 నుంచి రూ.69,100 జీతంతో పాటు కేంద్ర ప్రభుత్వ అలవెన్సులు కూడా వర్తిస్తాయి.

**ఎంపిక విధానం ఇలా..**

టైర్ 1 పరీక్ష ఆన్‌లైన్ విధానంలో 100 ఆబ్జెక్టివ్ ప్రశ్నలకు 100 మార్కులకు ఉంటుంది. పరీక్ష గంట వ్యవధిలో జరుగుతుంది. ప్రతి తప్పు సమాధానానికి ¼ నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ 2 పరీక్ష భాషా అనువాదం డిస్క్రిప్టివ్ టెస్ట్ విధానంలో ఉంటుంది. ఇది 50 మార్కులకు ఉంటుంది. ఇది క్వాలిఫైయింగ్ టెస్ట్ మాత్రమే. ఈ పరీక్ష కూడా గంట వ్యవధిలో ఉంటుంది. ఇక టైర్ 3 ఇంటర్వ్యూ ఉంటుంది. ఇది 50 మార్కులకు ఉంటుంది.



# మౌలిక వసతుల కోసం ఎమ్మెల్యేకు కాలనీవాసుల వినతి

మల్కాజిగిరి, తెలంగాణ ముచ్చట్లు:

మల్కాజిగిరి నియోజకవర్గంలోని ఎన్ఎండీసీ కాలనీ వీధి సంఖ్య 3లో మౌలిక సదుపాయాల కొరతపై స్థానికులు శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన వారు, కాలనీలో సీసీ రోడ్లు వేయాలని, త్రాగునీటిలో ఒత్తిడి సమస్యను పరిష్కరించాలని, పారిశుధ్య నిర్వహణను బలోపేతం చేయాలని, ఫాగింగ్ నిర్వహణ చేపట్టాలని కోరారు. వినతిపై స్పందించిన శాసనసభ్యుడు సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందజేసి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ గౌడ్, సాయికృష్ణ పరాశర్, శరత్ కుమార్, వరలక్ష్మి, ఎంఎస్ నారాయణ, శ్రీనివాస్, వెంకటచారి, మోహన్ రావు, తేజ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

- నారాయణ జూనియర్ కాలేజీలో ఫాదర్స్ డే వేడుకలు
- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:

విద్యార్థులు కృషితో అన్ని రంగాల్లో రాణించి, తల్లిదండ్రులకు, సమాజానికి గౌరవం తీసుకురావాలని ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్‌లోని చక్రిపురం శ్రీ కృష్ణ కన్వెన్షన్‌లో ఈసీఐఎల్ నారాయణ జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఫాదర్స్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థుల ఫీజు మొత్తాన్ని తానే భరిస్తానని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి దేశ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ వేణు కుమార్ రెడ్డి, డీన్ పవన్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు నేమూరి మహేష్ గౌడ్, బైరీ నవీన్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీశైలం, ప్రసాద్ రెడ్డి, సురేష్ రెడ్డి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

-వయోజన విద్య లైసెన్స్ ఆఫీసర్ ఏ. విజయకుమార్ రెడ్డి

జనగామ, తెలంగాణ ముచ్చట్లు:



వివిధ కారణాల వల్ల విద్యను మధ్యలో నిలిపినవారికి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఒక గొప్ప అవకాశం అని వయోజన విద్య లైసెన్స్ ఆఫీసర్ ఏ. విజయకుమార్ రెడ్డి తెలిపారు. దేవరుప్పుల మండలంలోని జెడ్పీహెచ్ఎస్ కామారెడ్డిగూడెంలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశాన్ని సందర్భించిన ఆయన, గ్రామీణ ప్రాంతాల్లో వయోజన విద్యపై అవగాహన కలిగించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మహిళా సమాఖ్యల ద్వారా గ్రామీణ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చే కార్యక్రమం ప్రారంభదశలో ఉందని, వారి ఎంపిక, వారికి బోధనచేయడానికి వాలంటీర్ల ఎంపిక తుదిదశలో ఉందని వివరించారు. టాస్, ఉల్లాస్ జనగామ జిల్లా ఇన్‌చార్జి ఎం. శంకర్రావు మాట్లాడుతూ, పనిచేస్తూనే చదువు కొనసాగించేందుకు టాస్ మాధ్యమంగా అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. ఉపాధ్యాయులు ఈ విషయాన్ని విద్యార్థులకు తెలియజేయాలని సూచించారు.

2025-26 విద్యా సంవత్సరానికి టాస్ ద్వారా పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఎంఈఓ జి. కళావతి తెలిపారు. దేవరుప్పుల మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఈ కోర్సులకు ప్రవేశాల ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా ఓపెన్ స్కూల్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. రాజేంద్ర కుమార్, పి. వెంకన్న, ఎం. శ్రీనివాసాచారి, మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుని పారిపోయిన పంచాయతీ కార్యదర్శి

కొత్తూరు, తెలంగాణ ముచ్చట్లు:

ఇన్ముల్నర్వ గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. సురేందర్‌పై లంచం కేసుతో అనిశా అధికారులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదుదారుడు నిర్మించుకుంటున్న భవనంపై జారీ చేసిన నోటీసును పక్కన పెట్టేందుకు ఈ అధికారి రూ.1,00,000 లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణ. అందులో రూ.50,000 తీసుకున్న సమయంలో అనిశా అధికారులు రంగంలోకి దిగారు.

అయితే అనిశా అధికారుల హాజరును గమనించిన సురేందర్ వెంటనే తన వద్ద ఉన్న లంచం మొత్తంతో పాటు నాలుగు చక్రాల వాహనంలో పారిపోయే ప్రయత్నం చేశాడు. వెంటాడిన అధికారులు ఆ వాహనాన్ని గుర్తించి నిలిపివేసి, లంచం డబ్బును స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం అనిశా అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటన పంచాయతీ స్థాయి అవినీతిపై మరింత దృష్టిని కేంద్రీకరించింది.

# తల్లాడ ప్రెస్ క్లబ్ కార్యదర్శిగా దేవబత్తిని సీతారాములు ఎన్నిక..

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

తల్లాడ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎండి బహుదూర్, ప్రధాన కార్యదర్శిగా దేవబత్తిని సీతారాములు ఎన్నుకున్నారు. వీరితోపాటు గౌరవాధ్యక్షులుగా టీకే ప్రసన్నన్, కోశాధికారిగా గొడ్ల బాబురావు, ఉపాధ్యక్షులుగా ఇనప నూరి కుటుంబరావు, గొల్లమందల ప్రేమ్ కుమార్, సలహాదారులుగా నిర్మలరాజు, కాంపాటి రవి, ప్రచార కార్యదర్శిగా నారపోగు ప్రసాదు, సభ్యులుగా కొత్తపల్లి విజయ్, బోనాసి శ్రీనివాసరావులను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు సకాలంలో అందించాలని కోరారు. తల్లాడ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని రాష్ట్ర నాయకులు రామ్ నారాయణ, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు ప్రత్యేకంగా అభినందించారు.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక



## బలరాంనగర్‌లో రూ.28 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు ప్రారంభం

**మల్కాజిగిరి, తెలంగాణ ముచ్చట్లు:**

మల్కాజిగిరి డివిజన్‌లోని బలరాంనగర్ ప్రాంతంలో సుమారు రూ.28 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ పనులు అధికారుల సమక్షంలో ప్రారంభమయ్యాయి. కార్పొరేటర్ శ్రవణ్ స్థానికులతో కలిసి పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే సుమారు రూ.10 లక్షల వ్యయంతో కొనసాగుతున్న మరో సీసీ రోడ్ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా ప్రాంతంలో అనేక కాలాలుగా కొనసాగుతున్న మౌలిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వర్షాలు తగ్గిన అనంతరం పనుల గణనీయ వేగంతో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.





## నాచారం డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:**

నాచారం డివిజన్‌లోని అన్నపూర్ణ కాలనీ కమ్యూనిటీ హాల్ ముందు సిమెంటు రోడ్డుకు రూ.50 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ పనులను ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్‌తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కాలనీవాసులు భారీ సంఖ్యలో హాజరై, రోడ్డుపనులకు నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యేకు, కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శాలువాలతో సత్కరించారు.

రాఘవేంద్రనగర్ అన్నపూర్ణ కాలనీలో ఇప్పటికే చాలా రోడ్లు కొత్తగా వేయించామని, ఈ సిమెంటు రోడ్డుతో చుట్టు పక్కల ప్రాంతాల రహదారి సమస్యలు తీరనున్నాయని కార్పొరేటర్ తెలిపారు. డివిజన్‌లో మిగిలిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈ బాలకృష్ణ, ఏఈ వినీత్, స్థానిక ప్రజాప్రతినిధులు, బారస కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరిరక్షణ కిట్ల పంపిణీ

**మల్కాజిగిరి, తెలంగాణ ముచ్చట్లు:**

మల్కాజిగిరి నియోజకవర్గంలోని 138వ మౌలాలి డివిజన్ పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరిరక్షణ కిట్లను కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “పారిశుధ్య కార్మికులు సేవా భావంతో పనిచేస్తూ సమాజ ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వర్షాకాలంలో కూడా వారు రోడ్లపై నిలిచిన నీరు తొలగించుట, కాలువల్లోని చెత్త తొలగించుట వంటి కార్యక్రమాల్లో నిమగ్నమవుతున్నారు,” అని పేర్కొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలకు సమాజం రుణపడి ఉందని అభిప్రాయపడి, ప్రజలు కూడా తమ వంతుగా సహకరించాలన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ఇంటి చెత్తను ‘స్వచ్ఛ ఆటో టిప్పర్’కు మాత్రమే ఇవ్వాలని, కాలువల్లోకి చెత్త వేయకుండా జాగ్రత్త పాటించాలని సూచించారు.

వర్షాకాలంలో విధులకు వెళ్తే కార్మికులు ఆరోగ్య పరిరక్షణ కిట్లలోని రెయిన్ కోట్, గ్లౌజులు తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. డివిజన్‌లోని ప్రతీ పరిశుద్ధ కార్మికుడికి కిట్లు అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ అజయ్, యాదగిరి, కిష్టమ్మ, భారతి, అంజమ్మ, మనీషా, ఊర్మిళ, భాస్కర్ రావు, సంగీత తదితర ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు. కార్మికులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరుతూ, డివిజన్‌ను పారిశుధ్యంలో ఆదర్శంగా తీర్చిదిద్దేలా పనిచేయాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలు

- **పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని విద్యుత్ అధికారులు**

**హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు.**



హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం సుధానపల్లి గ్రామంలో గల ఎస్సీ కాలనీలోని విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారిందని సంబంధిత అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్న ఎలాంటి చర్యలు తీసుకోలేదని గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# బిఆర్ఎస్వి రాష్ట్రస్థాయి సదస్సులో పాల్గొన్న హరీశ్ రావు,బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు**





ఉప్పల్ నియోజకవర్గంలో నిర్వహించిన బిఆర్ఎస్వి రాష్ట్రస్థాయి సదస్సులో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు.

ప్రస్తుత ముఖ్యమంత్రి ఎవ్వరికీ జై తెలంగాణ అనలేని వ్యక్తిగా అభివర్ణిస్తూ, “జై సోనియా, జై ఢిల్లీ, జై మోదీ” అనే వాడిగా విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డిలా నాయకులు రాజీనామా చేయకుండా పారిపోయారని ఆరోపించారు. సభలలో కేసీఆర్ పేరును తలుచుకోకుండా రేవంత్ రెడ్డి మాట్లాడే పరిస్థితి లేదన్నారు.

తెలంగాణ ద్రోహుల చరిత్రలో మొదటి పేరు చంద్రబాబు, రెండవది రేవంత్ అనేలా పరిస్థితి ఉందని, పోరాటాల చరిత్రలో కెసిఆర్ నాయకత్వం గురించి మరిచిపోవడం సమాజానికి చేటు అని పేర్కొన్నారు. పుస్తకాల్లో కేసీఆర్ పేరును తొలగించడమే కాకుండా, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం, బతుకమ్మ పండుగను అణచివేయడం, అంబేద్కర్ విగ్రహానికి విలువ ఇవ్వకపోవడం తెలంగాణ సంస్కృతి పట్ల అపహాస్యమని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను మరుగున పడేయాలన్న కుట్రలు జరుగుతున్నాయని, యువతతోనే అన్ని ఉద్యమాలు ప్రారంభమవుతాయని, కెసిఆర్ నాయకత్వంలో ఎంతోమంది యువతకు రాజకీయాల్లో స్థానం లభించిందని గుర్తు చేశారు. కేసీఆర్ విజన్‌తో రాష్ట్రం అభివృద్ధి దిశగా నడిచిందని, నీళ్ళు, నిధులు, నియామకాల విషయంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని తెలిపారు. ప్రస్తుతం బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ కలిసి తెలంగాణపై నీటి దోపిడీ కుట్రలు చేస్తున్నాయని, ప్రజలు ఈ కుట్రలను గుర్తించి విరుచుకుపడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

# 31న చలో కలెక్టరేట్

- **కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి.**
- **టియుసిఐ జిల్లా కోశాధికారి అమరపుడి శరత్.**

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**




ఈనెల 31న నిర్వహిస్తున్న చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా కోశాధికారి ఆమర్లపూడి శరత్ కార్మికులకు పిలుపునిచ్చారు.

సత్తుపల్లి మున్సిపల్ కార్మికులతో జరిగిన జనరల్ బాడీ లో శరత్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సంఘటిత, అసంఘటిత కార్మికుల తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారని, సకాలంలో జీతాలు లేక నెలల తరబడి జీతాలు పెండింగ్లో పెట్టడం తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నాయని, జీతాలు ఇఎస్ఐ, పిఎఫ్ తదితర చెల్లింపులు గురించి కార్మికులు అడిగితే పనిలో నుంచి తొలగిస్తామని బెదిరించడం నిత్యకృత్యమైందని, సింగరేణి హాస్పిటల్ ప్రభుత్వ సంస్థల్లోని యూనివర్సిటీలలో , మున్సిపల్ లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ సిబ్బందిని తీవ్ర మానసిక వేదనకు ఏజెన్సీలు మరియు కాంట్రాక్టర్లు గురి చేస్తున్నారని వీటికి వ్యతిరేకంగా చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు ఉద్యోగులకు ఆన్యాయం చేసింది అంటు గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకా కార్మికులకు అనేక హామీలు ఇచ్చింది. ప్రభుత్వ సంస్థలు అన్ని రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను కార్పొరేషన్ కిందకు తీసుకువచ్చి వేతనాలు పెంపుదల చేస్తానని, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు, ఆటో కార్మికులకు 10,000 నుండి 12,000 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చింది. సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి పూనుకుంటానని కనీస వేతనాలు జీవో లను సవరిస్తానని ప్రకటించింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త సీసాలో పాత సార సన్నంగా వ్యవహరిస్తుందని కార్మికులను ఉద్యోగులను నష్టం చేసే విధంగా పని గంటల పెంపు జీవోను 282లో తీసుకురావడంతో కార్మికుల పట్ల ఉద్యోగస్తుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ అంత ప్రేమ కనబరుస్తుందో అర్థం అవుతుందని వారు అన్నారు. హమాలీ మిల్లు భవన ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి మరింత జెటిలంగా తయారైందని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 31న జరిగే కలెక్టరేట్ ముందు ధర్నాలు జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. పని గంటల పెంపు జీవో 282ను తక్షణమే రద్దు చేయాలని నాలుగు లేబర్ కోడ్స్ ను విరమించుకోవాలని, రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో లేబర్ కోడ్ ల అమలను వ్యతిరేకిస్తు తీర్మానం చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో కార్మికులందరికీ 26వేల రూపాయల వేతనాన్ని ఇవ్వాలని, కనీస పెన్షన్ ను 9000 రూపాయల చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తడికమళ్ళ పుల్లారావు, పూచి రవి, ప్రవీణు, సుధాకర్, సాంబయ్య, యశోద, పుల్లమ్మ, ఏసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వి రాష్ట్ర సదస్సులో పాలకుర్తి నియోజకవర్గ యువజన నేతలు


**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**




హైదరాబాద్ మల్లాపూర్‌లోని వీఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వి రాష్ట్ర సదస్సులో పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్వి నాయకులు పాల్గొన్నారు. ఈ సదస్సు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం, బీఆర్ఎస్ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ నేతృత్వంలో నిర్వహించబడింది.

పాలకుర్తి, తొర్రూరు, దేవరుప్పుల, రాయపర్తి, కొడకండ్ల, పెద్దవంగర మండలాల నుండి నాయకులు ఈ సదస్సుకు హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు పాల్గొని కాళేశ్వరం, బనకచర్ల ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుల ద్వారా కలిగిన లాభాలు, ఎదురైన సమస్యలపై విద్యార్థి విభాగం నాయకులకు సమగ్రమైన అవగాహన కలిగించారు.

ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యువజన నాయకుడు కొతి ప్రవీణ్, బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేల్పుకొండ వెంకటేష్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి వడ్లకొండ వినయ్, రాష్ట్ర కార్యదర్శులు సుధీర్, రాజ్‌కుమార్, కోఆర్డినేటర్ దేశగాని సతీష్, గుండె రమేష్, దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్, మండల అధ్యక్షులు పందెనబోయిన మధు, పోశాల పవన్, రాహుల్ నాయక్, సింహాద్రి, సిరాజ్, అనుదీప్, మహేష్, రాంబాబు, యాకూబ్ పాషా, శ్రీకాంత్, అరుణ్, జగన్, పరుశురామ్, తండా ఉపేందర్, ప్రవీణ్, శివ కుమార్, సాయి, సన్ని, గణేష్, నరేష్, ప్రదీప్, శేఖర్, సతీష్, వేణు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## ఏఎస్సై గా పదోన్నతి పొందిన పోలీస్ అధికారిని అభినందించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లోని పలు పోలీస్ స్టేషన్లలో వివిధ హోదాలలో భాధ్యతలు నిర్వహించి... అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై) పదోన్నతి పొందిన సిహెచ్. నాగేశ్వరరావు, ఎస్. హర్జా, సిహెచ్ చంద్రశేఖర్, బి. కిషన్ యండీ.ఖాజామొహినుద్దిన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## రైతాంగ సాయుధ పోరాట యోధుడు నరసింహారెడ్డి 34వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

- **సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న**

**జనగామ, తెలంగాణ ముచ్చట్లు:**




తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ శాసనసభ్యుడు ఏసి రెడ్డి నరసింహారెడ్డి 34వ వర్ధంతి సభ ఈ నెల 28న జనగామలోని సాయిరాం కన్వెన్షన్ హాల్లో జరగనుంది. ఈ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న ప్రజలకు, నాయకులకు పిలుపునిచ్చారు.

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో వర్ధంతి సభకు సంబంధించి సిపిఎం ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భూమి, భుక్తి, వెట్టిచాకిరి నిర్మూలన కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నరసింహారెడ్డి కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.

ఈ పోరాటం ఫలితంగా పది లక్షల ఎకరాల భూమి పీడిత ప్రజలకు పంపిణీ చేయబడిందని, దాదాపు నాలుగు వేల మంది యోధులు అమరులయ్యారని, ఈ పోరాటమే దేశవ్యాప్తంగా భూసంస్కరణల చట్టానికి దారితీసిందని వివరించారు. నరసింహారెడ్డి ప్రజావాణిగా అసెంబ్లీలో నిలిచారని, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం నిరంతర పోరాటం చేసిన నాయకుడిగా ఆయన స్మరించాల్సిన వ్యక్తి అని అన్నారు.

ప్రస్తుతం దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో కార్మికులు, రైతులు, మధ్యతరగతి ప్రజలపై భారాలు పెరుగుతున్నాయని, ప్రభుత్వ విధానాలు కార్పొరేట్ మద్దతుతో ప్రజలను నిర్లక్ష్యం చేస్తున్నాయని పేర్కొన్నారు.వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎండి అబ్బాస్ హాజరుకానున్నారు. సభలో ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు, మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, భూమ వెంకన్న, గుండె వేణు, పైడిపాల శేఖర్, వీరస్వామి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక






# లబ్ధిదారులకి రేషన్ కార్డులు పంపిణీ!

- **లబ్ధిదారులకి అందజేసిన ఎమ్మెల్యే**

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి మండలం, కొత్తూరు గ్రామ రైతు వేదికలో లబ్ధిదారులకి రేషన్ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి.

ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఎన్నో సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరియు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నటువంటి రేషన్ కార్డులు నేడు ఇందిరమ్మ ప్రభుత్వంలో వారి కళ నెరవేరింది అని అన్నారు. ప్రతి దానికి కూడా రేషన్ కార్డు ఎంతో అవసరం ఉంటుంది, కానీ 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పరిపాలనలో పేద ప్రజల గురించి ఆలోచించకుండా మాయ మాటలు చెబుతూ పబ్బం గడుపుకుంటూ వచ్చారు అని అన్నారు, పెళ్లయి పిల్లలు పుట్టిన గాని రేషన్ కార్డు లేని పరిస్థితి, కుటుంబంగా గుర్తింపు లేని పరిస్థితి, ఎన్నో సంవత్సరాల వారి ఆశ నేడు ఇందిరమ్మ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నాయకత్వంలో ఈరోజు ప్రజలందరికీ రేషన్ కార్డులు అందించడం జరుగుతుంది అని తెలిపారు.

ఆరోగ్యశ్రీ రావాలన్న రేషన్ కార్డు ఉండాలి, సన్న బియ్యం తీసుకోవాలన్న, విద్యార్థులకు స్కాలర్షిప్ రావాలన్న, ఇన్కమ్ సర్టిఫికెట్ రావాలన్న రేషన్ కార్డు ఉండాలి, ఏ గవర్నమెంట్ దానికి అప్లికేషన్ పెట్టుకోవాలన్న రేషన్ కార్డు ఉండాలి, కానీ గత ప్రభుత్వంలో రేషన్ కార్డ్ ఇస్తే పేదలందరూ వీటికి అర్హులు అవుతారనే ఒక దుర్బుద్ధితో, ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, ఈరోజు మీ దీవెనలతో వచ్చిన మీ ఇందిరమ్మ ప్రభుత్వం మీకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్కరూ కూడా మీ కుటుంబానికి గుర్తింపు ఉండాలని రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుంది.

అధికారులు కూడా ఇంకా ఎక్కడైనా అరాకొర ఆగిపోతే వాటిని వెంటనే పరీక్షించి లబ్ధిదారులకు చేకూరే లాగా చేయాలి, ప్రతి పేద ప్రజలకు అధికారులు ఓపికతో సమాధానం చెప్పి వారి గౌరవాన్ని కాపాడుకోవాలి. సత్తుపల్లి నియోజకవర్గంలో అర్హత కలిగిన ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు రాలేదు అనే సమాచారం నాకు వస్తే తప్పకుండా ఆ అధికారులపై చర్యలు తీసుకోవటానికి మేము ఆలోచించము, ప్రజలే మరియు వారి బాగోగులే మాకు ముఖ్యము అని అన్నారు.ఎవరైనా సరే ఏ గవర్నమెంట్ పథకానికైనా సరే మధ్యవర్తులకి కానీ ఎవరికైనా కానీ ఒక్క రూపాయి ఇచ్చే పని లేదు, ఎవ్వరైనా డబ్బులు అడిగితే వారి వివరాలు నేరుగా మాకు చేరవేయండి, చేరవేసిన మరుక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.ఇది పేదల ప్రభుత్వం, బడుగు బలహీనుల కోసం ఆలోచించే ప్రభుత్వం, నిత్యం మీ ఎదుగుదలని కోరుకునే మన ఇందిరమ్మ ప్రభుత్వం 18 నెలల కాలంలో ఇచ్చిన మాట ప్రకారం ఎన్నో సంక్షేమ పథకాల మీకు అందిస్తున్నాం, మీరు బాగుంటేనే రాష్ట్రం దేశం బాగుంటదని, అను నిత్యం మీకోసం తపించే ప్రభుత్వాన్ని మీరు ఎన్నుకున్నారు.

నిత్యం మీ అభివృద్ధి మీ సంక్షేమం కోసమే మేము బాధపడుతున్నాం, నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు మేము అందుబాటులో ఉండి, మీకు కావాల్సిన అవసరాలన్నీ మేము సమకూరుస్తున్నాం,మీ దయతో మాకు ఇచ్చిన ఈ గౌరవాన్ని మాకు ఊపిరి ఉన్నంతకాలం సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల బాగోగుల కోసమే శ్రమిస్తాము తప్ప మాకు ఏ ఆలోచన ఉండదు.ఎవరికీ ఏ అవసరం ఉన్నా కానీ నేరుగా వచ్చి మమ్మల్ని కలవండి కలిసిన మరుక్షణమే మీ ఇబ్బందులు నెరవేర్చే బాధ్యత మేము తీసుకుంటాం. మీ కోరికలకు అనుగుణంగానే మీకు అవసరమైన ప్రతి ఒక్క కార్యక్రమాన్ని చేసుకుంటూ వస్తున్నాము, రాబోయే రోజుల్లో కూడా మీ ఆసిస్సులు ఆశిస్తున్నాం అని సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి సందేశాన్ని ఇచ్చారు.




# వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తేవాలి

- **సంక్షేమ పథకాలను పేదలకే వర్తింపజేయాలి.**
- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ . .**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

శనివారం తెలంగాణ వ్యవసాయ కారం సంఘం తల్లాడ మండల మహాసభ దొడ్డ కృష్ణయ్య భవన్లో పులి కృష్ణయ్య షేక్ నన్నేసా అధ్యక్షతన జరిగింది .సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నంలో భాగంగా కేంద్రంలో 50 లక్షల 60 వేల కోట్ల బడ్జెట్ పెరిగిన కేవలం 69 వేల కోట్లు కేటాయించి ఉపాధి కూలీలకు కూలి గిట్టుబాటు కాకుండా అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు .గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ పనులు తగ్గి ఉపాధి కోసం ఎదురుచూస్తున్న కూలీలకు పని కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఉపాధికి నిధులు తగ్గించడం వల్ల ఇతర పనులకు కారు చౌకగా కూలీలు శ్రమదోపిడికి గురవుతున్నారని ఆయన విమర్శించారు. గ్రామాలలో ఆదాయాలు లేక వైద్యంకు, కుటుంబ అవసరాలకు, కుటుంబ పోషణకు ,ఆర్థిక వనరులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు . కేంద్ర ప్రభుత్వం కూలి చట్టం అమలు కోసం వ్యవసాయ కార్మికుల భద్రత ,రక్షణ, కోసం సమగ్ర కూలి చట్టం తేవాలని,

ఆ చట్టం అమలుకి గ్రామపంచాయతీలను వేదికలుగా నిర్ణయించాలని కూలీలందరినీ పంచాయతీ పరిధిలో కేరళ తరహాలో నమోదు చేసి పనులన్నింటికీ రేట్లు నిర్ణయించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో 3 లక్షల కోట్లు కేటాయించి ఉపాధికి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరంలో ప్రతి సభ్యుడికి 200 రోజులు పని కల్పించాలని, ఆయన డిమాండ్ చేశారు. కూలీల రక్షణకు ,భద్రతకు, కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు ఇప్పటికే వ్యవసాయ కూలీలకు,ఉపాధి కూలీలకు , పౌష్టిక ఆహారపదార్థాలు, కుటుంబ అవసరాలకు అందుబాటులో లేక పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని పేద కుటుంబాల పోషణ రక్షణ కోసం ప్రతి కూలి కుటుంబానికి నెలకు పదివేల రూపాయలు ప్రభుత్వం ఇచ్చి రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం ఐక్యంగా పోరాటం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర నాయకులు జాగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి రావడానికి ముందు స్విస్ బ్యాంకు లో ఉన్న 75 లక్షల కోట్ల నల్లధనాన్ని తెచ్చి పేదల బ్యాంక్ అకౌంట్లో ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తానని వాగ్దానం చేశాడు. భారతదేశంలో కాంగ్రెస్ పాలనలో నిరుద్యోగం పెరిగినందున నన్ను గెలిపిస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగాన్ని లేకుండా చేస్తానని ప్రజలకు వాగ్దానం చేసి నేడు ప్రజలను, నిరుద్యోగులను, మోసం చేశాడు. జీఎస్టీ పేరుతో ప్రతి నెల రెండు లక్షల కోట్లు వసూలు చేస్తున్నాడని, ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ అమ్మకానికి పెట్టాడు, రైతు వ్యతిరేక, మహిళా వ్యతిరేక కార్మిక వ్యతిరేక, ప్రజావ్యతిరేక ,చట్టాలను అమలు చేయాలనే ప్రయత్నంలో ఉన్నాడని,దేశ సంపదను పేదల కష్టార్జితాన్ని ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చిన సంపదను అంబానీ ,అదానికి దోచిపెడుతున్నాడని శ్రీ జాజిరి అన్నారు. సమస్యల పరిష్కారం చేతకాక పేదలు తినే తిండి మీద, కట్టుకునే బట్టల మీద, మనుషుల ఆహార అలవాట్ల మీద ,ఆంక్షలు విధించి దళితులను, గిరిజనులను మహిళలను మత ఉన్మాదం తోటి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు పేదలు ఐక్యంగా పోరాడాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు మహిళలకు ప్రతినెలా 2500 ఇస్తానని హామీ ఇచ్చారు. అమలు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి పనిని విస్తరిస్తామని రోజు కూలి 400 రూపాయలు ఇస్తామని సంవత్సరంలో 150 రోజులకు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .వలసల నివారణ కోసం ఉన్న ఊర్లోనే ఉపాధి కోసం పనులు చేయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు .సమగ్ర కూలి చట్టం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేరళ తరహాలో చట్టం చేయాలని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో కూలీరేట్లను నిర్ణయించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ సత్యానారాయణ రెడ్డి , మాట్లాడుతూ పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు, అయినాల రామలింగేశ్వర రావు గారుత ఎం మోహన్ రావు మాట్లాడారు అధ్యక్ష కార్యదర్శులుగా మన్నెపల్లి రామారావు పులి కృష్ణయ్య ఎన్నికైనారు. మరో 18మందితో నూతన కమిటీ ఎన్నికయింది. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు చల్ల నాగేశ్వరరావు , ఆ దూరి జీవరత్నం షేక్ నన్నేసాహెబ్ మహిళలు వ్యవసాయ కూలీలు హాజరైనారు.

# జిల్లాలో రైతులందరికీ యూరియా సరఫరా చేస్తాం..

- **రైతులను రెచ్చగొడితే కేసులు నమోదు చేస్తాం..**
- **గంగదేవిపాడు సొసైటీని తనిఖీ చేసిన సీపీ సునీల్ దత్ ..**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లాలో రైతులకు కావాల్సిన యూరియా ప్రభుత్వం దగ్గర సిద్ధంగా ఉందని, ప్రతి ఒక్క రైతుకు అందుతుందని, రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. శనివారం తల్లాడ మండలం గంగదేవిపాడు సొసైటీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు యూరియాను తీసుకెళ్లేందుకు సొసైటీకి వచ్చారు. తొలుత రికార్డులు పరిశీలించిన ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. రైతులకు కావాల్సిన యూరియా ప్రభుత్వం దగ్గర అందుబాటులో ఉందని, దశలవారీగా రైతులకు అందించడం జరుగుతుందన్నారు. రైతులను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ఉసిగొలిపితే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ ను సిపి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు కలక్కుండా యూరియాను సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం యూరియాను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పోలీస్ అధికారులు ఉన్నారు.



# ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఎన్నిక

- **ఆసరా లేని నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం..**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

వైరాలోని హజ్రత్ అలీ ఇబ్నె తాలిబ్ మసీదు లో శనివారం వైరా ముస్లిం వెల్ఫేర్ కమిటీని ముస్లిం మత పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షునిగా షేక్ కౌసర్, ఉపాధ్యక్షులుగా ఎండి. యాదుల్ ఖురేషి, షేక్ బాబు, కార్యదర్శిగా ఎండి. అన్వర్, జాయింట్ సెక్రటరీగా షేక్. బాబు జానీ, కోశాధికారిగా షేక్ రంజాన్, జాయింట్ కోశాధికారిగా షేక్ గౌస్ లతో పాటు మరో 18 మంది సభ్యులను కమిటీ మెంబర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా వెల్ఫేర్ కమిటీ నూతన కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన షేక్. కౌసర్ మాట్లాడుతూ వైరాలోని ఆసరా లేని నిరుపేద ముస్లిం సోదరులకు కమిటీ తరపున అండగా ఉండడమే కాకుండా ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాల కోసం నిరంతరం పోరాటాలు చేస్తామని, అసంపూర్తిగా మిగిలి ఉన్న షాదిఖాన నిర్మాణం, ఈద్గా స్థలం సమస్యలను ఎమ్మెల్యే శ్రీ మాలోతు రామదాసు నాయక్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. వెల్ఫేర్ కమిటీకి ప్రతి ఒక్క ముస్లింలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో షేక్ వలిజాన్, షేక్ మీరా, ఎండి. ఫిరోజ్, షేక్. రెహమాన్, సయ్యద్, హతావుల్లా షేక్. నయం, పఠాన్ నిజాం తదితరులు పాల్గొన్నారు.



# నేడు జిల్లా సగర సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

- **పెద్దమందడి మండల సాగర సంగం అధ్యక్షులు దిండు చంద్రశేఖర్**

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**



నేడు వనపర్తి జిల్లా సగర సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు పెద్దమందడి మండల సాగర సంగం అధ్యక్షులు దిండు చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సంఘం ఫంక్షన్ హాల్లో సగర సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి పెద్ద ఎత్తున సాగరులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రమాణ స్వీకారోత్సవం చేయనున్న నూతన కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. సాగరులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా కమిటీలో చర్చించుకుని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఆదివారం నిర్వహించే సగర సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి జిల్లా వ్యాప్తంగా సాగరులు పెద్ద ఎత్తున తరలివచ్చి, ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దిండు చంద్రశేఖర్ కోరారు.



# నిరుపేదలకు కాంగ్రెస్ తోడు

**ప్రతి పేద కుటుంబానికి గూడు**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

మధిర నియోజకవర్గంలో మధిర ముద్దుబిడ్డ ప్రజల మనిషి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో శనివారం నేరడ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ముగ్గులు పోసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మండల అధికారులు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నేరడ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మం జూరైన గ్రహాలకు ముగ్గులు పోయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ అఫ్జల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వనం చిన్నప్ప షేక్ సుభాని గ్రామ కాంగ్రెస్ నాయకులు పి లక్ష్మయ్య గ్రామ బీసీ సెల్ నాయకులు, గొర్రె ముచ్చు ఈశ్వరమ్మ మాజీ సర్పంచ్, షేక్ షర్ఫుద్దీన్ బూత్ కన్వీనర్, హౌసింగ్ ఏఈ సుప్రియ, పంచాయతీ కార్యదర్శి బంధం అర్జున్, షేక్ యాకుబ్ పాషా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పంచాయతీ గుమస్తాలు గొర్రె ముచ్చు నానయ్య రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భవిత సెంటర్ నిర్మాణానికి 8 లక్షలు నిధులు మంజూరు

- **అవసరమైన మౌలిక వసతులు కల్పించడం పట్ల హర్షం**
- **గ్రామ కాంగ్రెస్ నాయకులు మద్దిర శ్రీశైలం**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామానికి ప్రత్యేక అవసరాల గల విద్యార్థుల చదువు కొరకు భవిత సెంటర్ నిర్మాణానికి 8 లక్షల నిధులు మంజూరు అయినట్టు గ్రామ కాంగ్రెస్ నాయకులు మద్దిర శ్రీశైలం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి కృషితో భవిత సెంటర్ మంజూరు చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిందని , ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కోసం గ్రామంలో భవిత సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి భవనానికి కావలసిన స్థల పరిశీలన సంబందిత శాఖ ఏ ఈ సాయిరెడ్డి పరిశీలించడం జరిగింది. దీనికి త్వరలోనే పనులు చేపడతామని తెలియ జేశారు. పాఠశాల విద్యార్థుల తరపున, గ్రామం తరపున భవిత సెంటర్ మంజూరు చేసినందుకు వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాత్లవత్ లక్ష్మణ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు మద్దిర శ్రీశైలం మాజీ సర్పంచ్ సిద్దయ్య,చందు, ఇందిర లక్ష్మారెడ్డి,నరేష్, కృష్ణ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# సింగారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

- **ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపీ వద్దిరాజు,మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య**

**బయ్యారం, తెలంగాణ ముచ్చట్లు:**

ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం మండలానికి చెందిన సింగారం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ...సమానత్వానికి ప్రతీకగా నిలిచిన అంబేద్కర్ ఆశయాలను యువత అనుసరించాలని, గ్రామాలలో సామాజిక చైతన్యం బలపడాలని ఆకాంక్షించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఇల్లందు మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ అంగోత్ బిందు,అదేవిధంగా బయ్యారం మండల అధ్యక్షుడు తాత గణేష్, మండల ఉపాధ్యక్షుడు ఏనుగుల ఐలయ్య, మురళికృష్ణ, గంగుల సత్యనారాయణ, కొండల్ శ్రీను, శోభన్ నాయక్, దావా శ్రీకాంత్, కంబాల లెనిన్, కీర్తి ఉదయ్, సతీష్ నాయక్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉపకేంద్రాల్లో తనిఖీ చేసిన ఏడీఈ రణధీర్ రెడ్డి

**జాఫర్గడ్, తెలంగాణ ముచ్చట్లు:**

జాఫర్గడ్ మండల పరిధిలోని 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల్లో ఆపరేషన్ ఘనపూర్ టీఎస్ఎన్పిడీసీఎల్ ఏడీఈ పాల్వాయి రణధీర్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జాఫర్గడ్, ఓబులాపూర్, కూనూర్, ఉప్పుగల్ సబ్‌స్టేషన్లలో జరిపిన తనిఖీల్లో విధుల్లో ఉన్న సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సబ్‌స్టేషన్ల సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి గంటకు లాగ్ బుక్‌లో రీడింగ్ నమోదు చేయాలని సూచించారు. సబ్‌స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతిరోజూ రెండు సబ్‌స్టేషన్లను తనిఖీ చేస్తున్నామని, విధుల్లో నిర్లక్ష్యం కనిపిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.




లైన్ క్లియర్ ఇచ్చినపుడు లేదా తీసుకున్నపుడు ఎర్త్ కర్రలు తప్పనిసరిగా వాడాలని సూచించారు. నెలాఖరు దగ్గరపడుతున్న తరుణంలో విద్యుత్ బకాయిల వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని, వసూళ్లలో వేగం పెంచాలని సూచించారు. వినియోగదారులు బిల్లులు సకాలంలో చెల్లించి బకాయిలు లేకుండా చూసుకోవాలన్నారు.

వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో వినియోగదారులు, ముఖ్యంగా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తడి చేతులతో స్టార్టర్ డబ్బాలు తాకకూడదని, ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజులను స్వయంగా మార్చకూడదని, ఇళ్లపై రేకులు లేదా ఇనుపచువ్వలకు సపోర్టు వైర్లు కట్టకూడదని హెచ్చరించారు. వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ స్థంభాలు ముట్టకూడదని, సరఫరాలో అంతరాయం వచ్చినపుడు వెంటనే సంబంధిత సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు మురళి, శరత్, రాజు, రాంరెడ్డి, అన్‌మ్యాన్డ్ వర్కర్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.





# బోనకల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

బోనకల్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయన పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, విచారణలో వున్న కేసులు, చార్జిషీట్, ఫంక్షనల్ వర్టికల్స్, 5s అమలు, హెచ్ఆర్ఎంఎస్, జనరల్ డైరీ రికార్డులు, కేసుల్లో వున్న వాహనాలను పరిశీలించారు. రిసెప్షన్,పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు తదితర అంశాలను పరిశీలించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు.



## 2025 'మోస్ట్ పాపులర్ వైశ్య మేల్' అవార్డు డా. నరేష్ కుమార్ గజ్జలకు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

గచ్చిబౌలిలోని ప్రధాన్ కన్వెన్షన్ సెంటర్లో వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ - 2025 వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీఎక్స్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా. నరేష్ కుమార్ గజ్జల 2025 సంవత్సరానికి "మోస్ట్ పాపులర్ వైశ్య మేల్" అవార్డును అందుకున్నారు.

ప్రజాధారిత ఓటింగ్ పద్ధతిలో నిష్పక్షపాతంగా ఎంపిక చేసిన ఈ అవార్డు వైశ్య సమాజంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించబడుతోంది. డా. నరేష్ న్యూరోసర్జరీ రంగంలో అందించిన విశేష సేవలు, రోగుల పట్ల ఆయన చూపిన మానవీయత, సామాజిక ఆరోగ్యంపై ఆయన కృషి ఈ గౌరవానికి కారణమయ్యాయి.

ఈ విజయాన్ని టీఎక్స్ హాస్పిటల్స్ గర్వంగా పంచుకుంటోంది. "డా. నరేష్ మా సంస్థకు చెందినవారు అనే గర్వంతో పాటు, వైశ్య



సమాజంలో ఉత్తమ వైద్యుడిగా ఆయనకు లభించిన గుర్తింపు మాకు ప్రోత్సాహకరంగా నిలుస్తోంది," అని హాస్పిటల్ ప్రతినిధులు తెలిపారు.

ఈ అవార్డ్స్‌ను శ్రీ ఎమ్మాడి ఆవిష్కరించగా, సుమధుర ఫౌండేషన్ ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరించింది. మణేపల్లి జ్యువెల్లర్స్, వాసవి కన్స్ట్రక్షన్స్, యెమ్మడి జ్యువెల్లర్స్ వ్యవస్థాపకులు వంటి ప్రముఖులు తమ మద్దతు అందించారు.ఈ కార్యక్రమం వైశ్య సమాజ ప్రతిభ, పరంపరల విలువలు, ప్రజల విశ్వాసానికి ప్రతిబింబంగా నిలిచింది.

# సీజనల్ వ్యాధులపై ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకు అవగాహన..

- **గ్రామాల్లో ప్రజలకు విస్తృత సేవలు అందించాలి..**
- **తల్లాడ మండల వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్..**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

సీజనల్ వ్యాధులపై ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు తల్లాడ మండల ప్రాథమిక ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రత్న మనోహర్ శనివారం అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో సురేష్ బాబు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ సింధు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ అందరూ తమ హెడ్ క్వార్టర్ లో ఉంటూ సమయ పాలన పాటించాలని, ప్రతి రోజూ గృహ సందర్శన చేయాలని, గుర్తించిన ప్రతీ జ్వరం కేసులకు డెంగ్యూ ఆర్డిడి కిట్ పరీక్ష నిర్వహించాలని, పాజిటివ్ వస్తే వెంటనే ఆసుపత్రికి పంపించాలన్నారు. ప్రతీ జ్వరం కేసులను పూర్తీ తగ్గే వరకు 3నుండి 4రోజుల వరకూ ఫాలో అప్స్ చేయాలి.

ప్రతీ ఆశా కార్యకర్తలకు 25 డెంగ్యూకిట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతీ జ్వరం కేసు కి ఆశా లెవెల్ లోనే డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతీ రోజు డ్రై డే యాక్టివిటీస్ చేయాలని, పంచాయతీ వారితో సమన్వయం చేసుకోవాలని... ఏదైనా గ్రామంలో 4,5 జ్వరం కేసులు నమోదు అయితే అక్కడ వైద్య శిబిరం నిర్వహించాలి. సూపర్వైజర్స్ క్షేత్ర స్థాయిలో ప్రతీ రోజూ యాక్టివిటీస్ క్లోజ్ మానిటరింగ్ చేయాలని, ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, కాచి చల్లార్చిన నీరు త్రాగాలని ప్రజలకూ అవగాహన కల్పించాలి.

ఎంపీడీవో సురేష్ బాబు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామాలలో నిత్యం పరిషత్ పర్యటిస్తూ ఎటువంటి పారిశుధ్య సమస్యలు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని తెలియజేసినారు. అనంతరం ఏఈ సింధు మాట్లాడుతూ మంచినీటి పైపులలో ఈ గ్రామాలలో ఎక్కడైనా లీకులు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని తెలియజేసినారు.ఈ సమావేశం లో హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్ హెల్త్ సూపర్వైజర్స్ పెద్ద పుల్లయ్య, కమల, భద్రమ్మ ఝాన్సీ లక్ష్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.3




## ఉత్తమ ర్యాంక్ సాధించిన విద్యార్థిని ఘనంగా సన్మానించిన కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ ప్రాంతానికి చెందిన ప్రజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థి వలిపే రామ్ చేతన్ పదవ తరగతి పరీక్షల్లో 589 మార్కులతో అత్యుత్తమ ఫలితాలు సాధించాడు. ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ మందుముల రజితా పరమేశ్వర్ రెడ్డి విద్యార్థిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐఓజిటి ఇంటర్నేషనల్ సంస్థ తరఫున ₹25,000 నగదు బహుమతిని కార్పొరేటర్ చేతుల మీదుగా రామ్ చేతన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ - "చేతన్ తన ప్రతిభతో పాఠశాలకి, ఉప్పల్ ప్రాంతానికి గౌరవాన్ని తీసుకొచ్చాడు. ఇతడిని ఆదర్శంగా తీసుకొని మరిన్ని విద్యార్థులు అభ్యాసంలో ముందుకు రావాలి" అని ఆకాంక్షించారు.

ప్రజ్ఞాన్ హైస్కూల్ నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దుతోందని ఆమె ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఐఓజిటి ఇంటర్నేషనల్ సంస్థ అధ్యక్షుడు దుబ్బ లక్ష్మారెడ్డి, కోశాధికారి జెట్ట సుధాకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ గోనె ప్రభాకర్ రెడ్డి, సభ్యులు మేకల రాంచందర్ రెడ్డి, మేకల రంగారెడ్డి, శామీర్పేట ధర్మారెడ్డి, షేర్ నర్సింహా రెడ్డి, సల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.



## గంగమ్మ తల్లి బోనాలకు హాజరైన రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ న్యూ విజయపురి కాలనీలో శ్రీ గంగమ్మ తల్లి బోనాలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.శనివారం సాయంత్రం గంగమ్మ బోనాలు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా గంగమ్మ తల్లి ఆలయంలో రజిత పరమేశ్వర్ రెడ్డి , గంగపుత్ర సంఘం నాయకులు, కాలనీ అధ్యక్షులు లెల్లెల వెంకటేష్ , జనరల్ సెక్రటరీ పబ్బు నరసింహ , నాగిరెడ్డి , తెల్కల మోహన్ రెడ్డి , ఆంజనేయులు , అంబటి యాదయ్య, కాయ హనుమంతు, గొంగడి వెంకటేష్, గోపాలకృష్ణ , కిరణ్, యాదగిరి, పూస సతీష్, ఇతర కాలనీ వాసులు తుమ్మల దేవిరెడ్డి, లెక్కల అంజిరెడ్డి, వెంకటేష్ సెట్ , భీంసేన్, మోహన్ నాయక్, బొడిగె మల్లేష్ కాలనీవాసులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.



# కార్గిల్ వీరుడు కల్నల్ జాయ్ దాస్‌గుప్తాను సత్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా 18 గ్రనేడియర్స్‌కు చెందిన యుద్ధ వీరుడు కల్నల్ జాయ్ దాస్‌గుప్తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్కరించారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి అధికార నివాసంలో కల్నల్ దాస్‌గుప్తా తన 80 ఏళ్ల తల్లితో కలిసి మర్యాదపూర్వకంగా సీఎం రేవంత్‌ను కలిశారు.



కార్గిల్ యుద్ధ సమయంలో టోలోలింగ్ కొండను పాకిస్తాన్ సైన్యం నుంచి తిరిగి స్వాధీనం చేసుకునే ఆపరేషన్‌కు అప్పట్లో మేజర్‌గా ఉన్న దాస్‌గుప్తా నాయకత్వం వహించారు. ఆ ఆపరేషన్‌లో ఆయన చూపిన అసామాన్య ధైర్యసాహసానికి గుర్తింపుగా భారత ప్రభుత్వం "సేనా మెడల్"ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర యువతను భారత సాయుధ దళాల్లో చేరేందుకు ప్రోత్సహించే మార్గాలపై సీఎం రేవంత్ మరియు కల్నల్ దాస్‌గుప్తా మధ్య చర్చ జరిగింది. దేశభక్తి, సేవా భావన కలిగిన యువతకు అర్మీ సేవ ఎంతో గౌరవమైనదని, ప్రభుత్వం వారి ఉత్సాహాన్ని ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటుందని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్‌సభ సభ్యుడు మల్లు రవి కూడా పాల్గొన్నారు.





# ఉనికిచెర్ల ఎస్ఆర్సీఎస్‌లో మాదకద్రవ్య నిరోధక అవగాహన సదస్సు

ధర్మసాగర్, తెలంగాణ ముచ్చట్లు:

ఉనికిచెర్లలోని శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్లో మాదకద్రవ్య రహిత సమాజ ఏర్పాటు లక్ష్యంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రహరీ క్లబ్ ఆధ్వర్యంలో, మండల విద్యాధికారి డాక్టర్ రామ్ ధన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రతినిధులు ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు.
ప్రధాన వక్తగా హాజరైన మండల అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితమే కాక కుటుంబాలు, సమాజాన్ని కూడా తారుమారు చేస్తుందన్నారు. యువత, విద్యార్థులు ఈ సమస్య పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.
సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దిలీప్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల ప్రభావంతో శారీరక, మానసిక, ఆర్థిక సమస్యలతో పాటు రోడ్డు ప్రమాదాలు కూడా అధికమవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వంతోపాటు ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, స్నేహితుల ఒత్తిడి వల్ల విద్యార్థులు, యువత గంజాయి, ఆల్కహాల్, హెరాయిన్, కోకైన్ వంటివి వాడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పదార్థాల వల్ల కలిగే నష్టాలను తెలుసుకొని జాగ్రత్తలు తీసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రిపోర్టర్ తోక సురేష్ మృతి

- శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా బ్యూరో ఈశ్వర్, బాజా శేఖర్

వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:

వనపర్తి జిల్లా, శ్రీరంగాపురం మండలం, పొలిటికల్ పవర్ దిన పత్రిక రిపోర్టర్ తోక సురేష్ తన నూతన గృహం నందు, వాటర్ క్యూరింగ్ చేసే క్రమంలో విద్యుత్ షాక్ గురై దుర్మరణం చెందారు. ప్రమాదం జరిగిన వెంబడే కుటుంబ సభ్యులు ఆయన మృతదేహాన్ని హుటాహుటిన వనపర్తి జిల్లా జనరల్ హాస్పిటల్ కు తరలించారు. ఆక్కడే ఆయన మరణించారు. సమాచారం అందిన వెంటనే కుటుంబ సభ్యులతో సంఘటన వివరాలు తెలుసుకొని వనపర్తి జిల్లా పొలిటికల్ పవర్ బ్యూరో యస్.ఈశ్వర్, స్టేట్ బ్యూరో భాజశేఖర్, వారి స్వగ్రామము పెబ్బేరు లో పార్తివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబానికి, తమ ప్రాగడ సానుభూతి తెలిపారు.



# రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతురు దుర్మరణం పాలవడం చాలా దురదృష్టకరం


- సాయిచరణ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

శనివారం ఉదయం షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో బైక్ పై వెళుతున్న తండ్రి కూతురును, ట్యాంకర్ ఢీకొనడంతో ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందిన తండ్రి మశ్చందర్, కూతురు మైత్రి ల, కుటుంబానికి ప్రభుత్వం పూర్తిగా సహాయం అందించాలని, తక్షణమే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.సాయిచరణ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా



అయన మాట్లాడుతు...
తండ్రి, కూతురు దుర్మరణం పాలవడం చాలా విచారకరమైన సంఘటనని, ఆ విషయం తెలిసి ఎంతో దిగ్భ్రాంతి చెందానని, ఆ విషయం తన హృదయాన్ని ఎంతో కలచివేసిందని టి.సాయిచరణ్ రెడ్డి తెలిపారు. ఉన్నత చదువు లు చదివి, ఉన్నత స్థానానికి ఎదగాలని కూతురు కోరిక. తన కూతురిని బాగా చదివించి అత్యున్నతమైన స్థానంలో చూడాలని ఆ తండ్రి ఆశ, ఒక లారీ రూపంలో ప్రాణాలు కోలుపోయి ఇద్దరు దుర్మరణం పాలవడం చాలా దురదృష్టకరమైన సంఘటనని, తండ్రి, కూతురు, మరణించిన వార్త విషయం నన్ను చాలా దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. బాధ తప్త హృదయంతో తెలిపారు. ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించి తండ్రి, కూతురు, ఆత్మకు శాంతి కలగాలని ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వర్షాకాలం సందర్భంగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలతో ఉండాలని, వాహనాలను జాగ్రత్తగా నడపాలని, ఒక నిండు ప్రాణం విలువ పోయినప్పుడు తెలుస్తుందని, ఒక ఇంటి పెద్దదిక్కుని కోల్పోతే, ఎంత బాధ పడాల్సి వస్తుందో అందరు గమనించాలని కోరారు. మృతి చెందిన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం తెలియజేశారు.



# మాల్దీవులకు రూ. 4,850 కోట్ల లైన్ ఆఫ్ క్రెడిట్

మాల్దీవులకు భారత్ రూ.4850 కోట్ల లైన్ ఆఫ్ క్రెడిట్‌ను ప్రకటించింది. అలాగే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ప్రారంభించింది. ఈ విషయాన్ని ఆ దేశ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెల్లడిరచారు. రెండు రోజుల పర్యటన కోసం శుక్రవారం ఉదయం మాల్దీవులకు నరేంద్ర మోడీ చేరుకున్నారు. వెలెనా ఎయిర్‌పోర్టులో మాల్దీవుల అధ్యక్షులు మహ్మద్ ముయిజ్జు, ఇతర కీలక మంత్రులు మోడీకి ఘన స్వాగతం పలికారు. సైనికుల మాల్దీవులకు నుంచి మోడీ గౌరవ వందనం స్వీకరించారు. అలాగే విమానాశ్రయంలో తనను కలిసి ప్రవాస భారతీయులతో మోడీ మాట్లాడారు. అనంతరం అధ్యక్షుడు ముయిజ్జుతో ద్వైపాక్షిక చర్చల్లో మోడీ పాల్గొన్నారు. మంత్రుల స్థాయిల్లోనూ చర్చలు జరిగాయి. ముయిజ్జుతో భేటీ అనంతరం మోడీ మీడియాతో మాట్లాడుతూ భారత్‌మాల్దీవుల మధ్య సంబంధాలు చరిత్ర కంటే పురాతనమైవని, సముద్రమంత లోతైనవని అని వ్యాఖ్యానించారు. ఇరు దేశాలు కేవలం ఇరుగుపొరుగు దేశాలు మాత్రమే కాదని, సహా ప్రయాణీకుల అని కూడా చెప్పారు. ఇరుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు ప్రారంభమైనట్లు తెలిపారు. ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు కృషి చేస్తునట్లు తెలిపారు. రక్షణ, భద్రతా రంగంలో పరస్పర సహకారం పరస్పర విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. మాల్దీవులు తన రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడానికి భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని తెలిపారు.

# తప్పు చేశా.. సరి చేసుకుంటా

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన చేయకుండా తప్పు చేశానని, ఇప్పుడు సవరించుకుంటానని ఏఐసిసి అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలో శుక్రవారం ఏఐసిసి ఒబిసి మోర్చా నిర్వహించిన 'భాగిదారి న్యాయ సమ్మేళన్' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రా హుల్ గాంధీ ప్రసంగిస్తూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఒబిసిల సమస్యలను లోతుగా అధ్యయనం చేయలేకపోయానని ఆవేదన చెందారు. ఒబిసిల హక్కులను సంపూర్ణంగా ర క్షించలేకపోయామని ఆయన తెలిపారు. ఒబిసిల చరిత్ర, సమస్యలను తాను కొద్దిగా ముందుగానే తెలుసుకుని ఉంటే అప్పట్లోనే కులగణన చేపట్టి ఉండేవాడినని అన్నారు. అది కాంగ్రెస్ పార్టీ తప్పు కాదని, ముమ్మాటికీ తన తప్పేనని అన్నారు. కాబట్టి ఇప్పుడు ఆ తప్పును సరి చేసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రైవేటు సంస్థల్లోనూ రిజర్వేషన్లు తీసుకుని రావాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జనగణనతో పాటు కుల



గణన చేసినప్పుడే ఎక్స్‌రే, స్కానింగ్ నివేదిక వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టిన కుల గణన దేశానికే ఆదర్శమని ఆయన చెబుతూ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు. కులగణన డేటా దేశంలోకేవలం తెలంగాణలో ఉందని అన్నారు. తెలంగాణలో ఒబిసి, ఎస్‌సి, ఎస్‌టిల డేటా ఉందని, సరైన డేటా ఉన్నప్పుడే ఏదైనా చేయగలమని ఆయన వివరించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేసే వరకూ విశ్రమించేది లేదన్నారు. అది తన శపథం అని ఆయన చెప్పారు. అవకాశాలు అందిపుచ్చుకునే సామర్థం అందరికీ రావాలని, కొందరికి తమ శక్తిని తెలుసుకోలేకపోవడమే సమస్య అని ఆయన తెలిపారు. దేశంలో దళితుల చరిత్రను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అర్థం చేసుకున్నారని అన్నారు. ఒబిసిల చరిత్ర ఎక్కడ ఉంది? ఎవరు రాశారు? అని ఆయన ప్రశ్నించారు. ఒబిసిల చరిత్ర రాయకపోవడం వెనుక ఆర్ఎస్ఎస్ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఒబిసి చరిత్రను ఆర్ఎస్ఎస్, బిజెపి అణచి వేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఒబిసిలు అన్ని రంగాల్లో వివక్షకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్పోరేట్ ఇండియాలో ఒబిసిలకు ప్రాధాన్యత లేదన్నారు. అదాని ఒబిసినా, మీడియా రంగంలో ఒబిసిలకు స్థానం ఎక్కడ ఉంది? అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, ఇంగ్లీషు నేర్చుకుంటే అవకాశాలు చాలా మెరుగు అవుతాయని ఆయన తెలిపారు. బిజెపి నాయకులు ఇంగ్లీషును వ్యతిరేకించడం అవివేకమవుతుందని ఆయన విమర్శించారు. ప్రాంతీయ భాషలతో పాటు ఇంగ్లీషు కూడా ముఖ్యమేనని ఆయన తెలిపారు. ఇంగ్లీషును వ్యతిరేకిస్తున్న వారు తమ పిల్లలను ఎక్కడ చదివిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఇంగ్లీషును దళిత, గిరిజన విద్యార్థులకు దూరం చేసే కుట్ర జరుగుతున్నదని ఆయన ఆరోపించారు.

# స్థానికత పేరుతో చట్టవిరుద్ధ బహిష్కరణలు

కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలో గల ఎన్డీఏ సర్కారు అవలంభిస్తున్న విద్వేషపూరిత రాజకీయాలపై పలు అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. అమెరికాలోని న్యూయార్క్ కేంద్రంగా పని చేసే ప్రభుత్వేతర సంస్థ హ్యూమన్ రైట్స్ వాచ్ (హెచ్‌ఆర్‌డబ్ల్యూ) కూడా బీజేపీ ప్రభుత్వం తీరుపై ఆందోళనను వ్యక్తం చేసింది. తన రాజకీయ ప్రయోజనాల కోసం కాషాయ సర్కారు ముస్లింలను టార్గెట్ చేసుకుంటున్నదనీ, అక్రమ వలసదారుల పేరుతో వందలాది మంది బెంగాలీ ముస్లింలను బంగ్లాదేశ్‌కు బలవంతంగా పంపుతోందని ఆరోపించి ంది. భారత పౌరులతో పాటు బెంగాలీ ముస్లింలను దేశం నుంచి ఏకపక్షంగా బహిష్కరించటం ద్వారా వివక్షను పెంచుతోందని హెచ్‌ఆర్‌డబ్ల్యూ ఆసియా డైరెక్టర్ ఎలైన్ పియర్సన్ అన్నారు. హెచ్‌ఆర్‌డబ్ల్యూ.. ప్రధానంగా మానవ హక్కులపై పని చేస్తుంది. దీనిపై పరిశోధనలూ జరుపుతుంది. భారత్‌లో నెలకొన్న పరిస్థితులపై హెచ్‌ఆర్‌డబ్ల్యూ ఆందోళనను వెలిబుచ్చింది. భారత అధికారులు ప్రజలను చట్టవిరుద్ధంగా బహిష్కరించటాన్ని ఆపాలని డిమాండ్ చేసింది. బహిష్కరణకు గురైనవారిలో చాలా మంది బంగ్లాదేశ్ సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చిన భారతీయ పౌరులు అని హెచ్‌ఆర్‌డబ్ల్యూ తెలిపింది. మే 7 నుంచి జూన్ 15 మధ్య కనీసం 1500 మంది ముస్లిం పురుషులు, మహిళలు, పిల్లలను బంగ్లాదేశ్‌కు బహిష్కరించారనీ, వీరిలో మయన్మార్ నుంచి వంద మంది రోహింగ్యా శరణార్థులూ ఉన్నారని బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ రిపోర్ట్‌ను ఉటంకిస్తూ హెచ్‌ఆర్‌డబ్ల్యూ వివరించింది. ఈ విషయంలో మాత్రం భారత్ నుంచి ఎలాంటి అధికారిక గణాంకాలూ లేకపోవటం గమనార్హం.

# పార్లమెంట్‌లో ఇక మాటల యుద్ధం

**న్యూఢిల్లీ** : ఆపరేషన్ సిందూర్ పై జూలై 28 లోక్ సభలో విస్తృతస్థాయి చర్చ జరగనున్నది. సోమవారం నాడు చర్చను రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రారంభిస్తారు. మంగళవారం నా డు రాజ్యసభ ఇదే అంశంపై చర్చ చేపడుతుం ది.పార్లమెంటు వర్షాకాలం సమావేశాలు ప్రా రంభమైనప్పటినుంచీ ప్రతిపక్షాలు ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు గట్టిగా పట్టు బడుతున్నా యి. శుక్రవారంనాడు జరిగిన అఖిలపక్షం స మావేశం తర్వాత ప్రతిపక్షాల డిమాండ్‌పై ప్రతిష్టంభన తొలగిపోయింది. ఆపరేషన్ సిందూర్, ఇతర అంశాలపై స్పీకర్ నిర్ణయం మేరకు చ ర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. లోక్ సభలో జరిగే చర్చలో హోం మంత్రి అమిత్ షా, విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్, బీజేపీ ఎంపీలు అనురాగ్ ఠాకూర్, నిషికాంత్ దూబే పాల్గొంటారని పార్టీ వర్గాలవారు తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ లోక్ సభలో చ ర్చ సందర్భంగా జోక్యం చేసుకునే అవకాశం ఉంది. అలాగే రాజ్యసభలోనూ చర్చ సందర్భం గా ప్రధాని మాట్లాడే అవకాశం ఉంది. మంగళవారం నాడు రాజ్యసభలో ఆపరేషన్ సిందూర్ పై జరిగే చర్చలోరక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్, విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్ తోపాటు



పలువురు ఎంపీలు పాల్గొంటారు. లోక్ సభలో ప్రతిపక్షనాయకుడు రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ నాయకుడు అఖిలేశ్ యాదవ్ పాల్గొంటా రు. తెలుగు దేశం పార్టీ పార్టీ నుంచి లావు శ్రీ కృష్ణదేవరాయలు, జిఎం హరీష్ బాలయోగి ఆ పరేషన్ సిందూర్‌పై మాట్లాడే అవకాశం ఉంది. ఆపరేషన్ సిందూర్ పై జూలై 28న సోమవారం నాడు లోక్ సభలో 16 గంటలు, జూలై 29న మంగళవారంనాడు రాజ్యసభలో 16 గంటలు చర్చ జరుగుతుందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి కిరెన్ రిజిజు తెలిపారు. అఖిల పక్షం సమావేశంలో ప్రతిపక్షాలు ఆపరేషన్ సిందూర్, బీహార్ లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ, ఇతరఅంశాలపై చర్చించాలని కోరాయని, అయితే అన్ని అంశాలనూ కలిసి చర్చించలేమని మంత్రి రిజిజు అన్నారు.

# థాయ్‌లాండ్-కంబోడియా ఘర్షణలు తీవ్రం..

థాయ్‌లాండ్, కంబోడియా దేశాల సరిహద్దుల్లో ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. దీంతో థాయ్‌లాండ్‌లోని భారత రాయబార కార్యాలయం.. భారతీయ పౌరులందరికీ కీలక ప్రయాణ సలహాను జారీ చేసింది. ఈ సరిహద్దు వివాదం కారణంగా ఇప్పటికే ప్రాణ నష్టం జరిగిందని చెప్పింది. ఒక సైనికుడితో పాటు మరో 15 మంది మరణించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. దీంతో భారత రాయబార కార్యాలయం అప్రమత్తమైంది. ప్రస్తుతం నెలకొన్న అస్థిర పరిస్థితుల దృష్ట్యా, భారతీయులు అప్రమత్తంగా ఉండాలని.. ప్రస్తుతం థాయ్‌లాండ్ వెళ్లాలనుకునే వారు ఆ ఏడు ప్రాంతాలకు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించింది. భారత రాయబార కార్యాలయం ముఖ్యంగా ఏడు థాయ్ ప్రావిన్స్‌లకు ప్రయాణించవద్దని తన పౌరులకు గట్టిగా సలహా ఇచ్చింది. ఈ ప్రాంతాలలో ఉబోన్ రాచతాని, సురిన్, సిసాకెట్, బురిరామ్, సా కేవో, చాంతబురి, ట్రాట్ ఉన్నాయి. ఈ ప్రావిన్స్‌లు కంబోడియా సరిహద్దుకు సమీపంలో ఉండటంతో.. అక్కడ ఘర్షణలు తీవ్రమయ్యే అవకాశం ఉందని భారత రాయబార కార్యాలయం ఆందోళన వ్యక్తం చేసింది. తాజా ఉద్రిక్తతలకు ఇటీవలే థాయ్‌లాండ్‌లో జరిగిన ఒక ల్యాండ్‌మైన్ పేలుడు కారణమని తెలుస్తోంది. ఈ పేలుడులో ఐదుగురు థాయ్ సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ పేలుడుకు కారణం కంబోడియానేనని థాయ్‌లాండ్ నిందించగా.. కంబోడియా మాత్రం తమకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పింది. అది పాత ల్యాండ్‌మైన్ వల్ల జరిగి ఉండవచ్చని వాదిస్తోంది. ఈ ఆరోపణలు, ప్రతి ఆరోపణలు సరిహద్దులో పరిస్థితిని మరింత క్లిష్టతరం చేశాయి. పరిస్థితి చేయి దాటిపోతుండటంతో.. థాయ్‌లాండ్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. కంబోడియాలోని తమ రాయబారిని వెనక్కి పిలిపించింది. అంతేకాకుండా థాయ్‌లాండ్‌లోని కంబోడియా రాయబారిని బహిష్కరించింది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# నష్టాల్లోకి జారుకున్న సిగాచి

ఇటీవల పాశమైలారం ప్లాంటులో జరిగిన ప్రమాదం సిగాచీ ఇండస్ట్రీలకు పెద్ద నష్టాలే మిగిల్చింది. దీంతో తొలి త్రైమాసికంలో కంపెనీ రూ.128.2 కోట్ల ఆదాయంపై రూ.101 కోట్ల నష్టాలను చవి చూసింది. గత ఏడాది ఇదే కాలంలో కంపెనీ రూ.95.7 కోట్ల ఆదాయంపై రూ.12.8 కోట్ల నికర లాభం నమోదు చేసింది. ఈ ఏడాది డిసెంబరు త్రైమాసికం నుంచి కంపెనీ ఆర్థిక పరిస్థితి గాడిలో పడే అవకాశం ఉందని కంపెనీ యాజమాన్యం భావిస్తోంది. ప్రమాదంలో దెబ్బతిన్న పాశమైలారం ప్లాంటును దశల వారీగా పునరుద్ధరించాలని కంపెనీ యోచిస్తోంది.




# లారస్ ల్యాబ్స్ లాభం రూ.163 కోట్లు


స్థానిక ఫార్మా కంపెనీ లారస్ ల్యాబ్స్ వర్తమాన ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి మంచి ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ఈ కాలానికి కంపెనీ రూ.1,570 కోట్ల ఆదాయంపై రూ.163 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఆదాయం 31.3 శాతం మాత్రమే పెరిగినా, నికర లాభం మాత్రం 1,185 శాతం పెరిగింది. కంపెనీ స్థూల లాభం కూడా 127 శాతం వృద్ధితో రూ.389 కోట్లకు చేరింది. కాంట్రాక్ట్ డెవల్‌పమెంట్ అండ్ మాన్యుఫాక్చరింగ్ ఆర్గనైజేషన్ (సీడీఎంఓ), జనరిక్, ఫినిష్డ్ డోసేజి ఫార్మ్స్ (ఎఫ్‌డీఎఫ్) వ్యాపారాలు పుంజుకోవడం క్యూ1లో బాగా కలిసి వచ్చాయని కంపెనీ వ్యవస్థాకులు, సీఈఓ చావా సత్యనారాయణ తెలిపారు. సీడీఎంఓ, జనరిక్, ఎఫ్‌డీఎఫ్ వ్యాపారాలను మరింత విస్తరించనున్నట్టు చెప్పారు.




# బిలియనీర్‌గా మారిన ఆల్ఫబెట్ సీఈఓ సుందర్ పిచాయ్

ఆల్ఫబెట్ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్ మరో అరుదైన ఘనత సాధించారు. ఆయన నికర సంపద విలువ బిలియన్ డాలర్ల మార్కును దాటింది. ఇంతటి సంపదను ఆర్జించిన అతికొద్ది మంది నాన్‌ఫౌండర్ సీఈఓల్లో ఒకరిగా సుందర్ పిచాయ్ నిలిచారు. గూగుల్ మాతృసంస్థ ఆల్ఫబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ మరో ఘనత సాధించారు. ఇటీవల ఆయన సంపద విలువ 1.1 బిలియన్ల డాలర్లకు చేరుకుంది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో ఈ వివరాలు వెల్లడయ్యాయి. ఆల్ఫబెట్ సంస్థ షేర్లు దూసుకుపోవడంతో సుందర్ పిచాయ్ సంపద విలువ కూడా అదే స్థాయిలో పెరిగింది. 2023 నుంచి ఆల్ఫబెట్ సంస్థ షేర్లు లాభాల బాటలోనే పయనిస్తున్నాయి. ఫలితంగా కంపెనీ మార్కెట్ విలువ 1 ట్రిలియన్ డాలర్ల మార్కును దాటింది. ఈ వ్యవధిలో ఇన్వెస్టర్లకు 120 శాతం మేర లాభాలు వచ్చాయి. ప్రస్తుతం ఆల్ఫబెట్ షేర్లు జీవితకాల గరిష్ఠం వద్ద ట్రేడవుతున్నాయి. ఫలితంగా సంస్థకు చెందిన ఉన్నతాధికారుల ఆస్తుల విలువ కూడా ఇదే స్థాయిలో పెరిగింది. ఈ క్రమంలో బిలియన్ డాలర్ల పైచిలుకు సంపద కలిగిన అతికొద్ది మంది నాన్ ఫౌండర్ టెక్ సీఈఓల్లో సుందర్ పిచాయ్ కూడా ఒకరిగా నిలిచారు. గురువారం త్రైమాసిక ఫలితాలు వెలువడిన తరువాత కంపెనీ షేర్లు 4.1 శాతం వరకూ పెరిగాయి. ఎనలిస్టుల అంచనాలకు మించి షేరు ధర దూసుకుపోయింది. ఇక పిచాయ్‌కు ఆల్ఫబెట్‌లో 0.02 శాతం వాటా ఉంది. ఈ వాటా మార్కెట్ విలువ 440 మిలియన్ డాలర్లు. అంతేకాకుండా, గత పదేళ్లల్లో ఆయన 650 మిలియన్ డాలర్ల విలువైన ఆల్ఫబెట్ షేర్‌లను విక్రయించారు. ఈ షేర్లను కూడా పిచాయ్ తన వద్ద పెట్టుకుని ఉంటే ఆయన సంపద విలువ 2.5 బిలియన్‌లకు చేరుకుని ఉండేదని బ్లూమ్‌బర్గ్ అంచనా వేసింది. సుందర్ పిచాయ్ తమిళనాడులో జన్మించిన విషయం తెలిసిందే. 1993లో ఆయన స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ స్కాలర్‌షిప్‌తో అమెరికాకు వెళ్లారు. 2004లో గూగుల్‌లో చేరిన ఆయన ఆ తరువాత అంచలంచెలుగా ఎదుగుతూ సీఈఓ స్థాయికి చేరుకున్నారు. ముఖ్యంగా క్రోమ్ బ్రౌజర్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. యాండ్రాయిడ్ విభాగానికి కూడా నేతృత్వం వహించారు. 2015లో గూగుల్ సీఈఓగా ఎంపికయ్యారు. ఆ తరువాత ఆల్ఫబెట్‌కు సీఈఓగా మరో మెట్టు ఎక్కారు. ఇక పిచాయ్ సారథ్యంలో సంస్థ ప్రస్తుతం ఏఐపై దృష్టిసారించింది. గతేడాది ఏఐపై గూగుల్ ఏకంగా 50 బిలియన్ డాలర్లను పెట్టుబడులుగా పెట్టింది.

# ఇంటెల్‌లో 24,000 ఉద్యోగాల కోత




అమెరికాకు చెందిన సెమీకండక్టర్ల (చిప్) తయారీ దిగ్గజం ఇంటెల్ ఏకంగా 24,000 ఉద్యోగాల కోత పెట్టే యోచనలో ఉంది. గత ఏడాది చివరినాటికి కంపెనీలో పనిచేస్తున్న 99,500 మంది సిబ్బందిలో ఇది దాదాపు 25 శాతానికి సమానం. ఈ ఏడాది చివరికి సిబ్బందిని 75,000కు తగ్గించుకోవాలని కంపెనీ భావిస్తోంది. జూన్ త్రైమాసికంలోనే కొందరిని ఇంటికి సాగనంపిన ఇంటెల్.. తాజాగా మరి న్ని విభాగాల్లో కోతలను ప్రారంభించింది. ఆర్థిక కష్టాల్లో ఉన్న ఇంటెల్‌ను తిరిగి గాడి లో పెట్టేందుకు కొత్త సీఈఓ లిప్ బు టాన్..భారీ వ్యాపార పునర్వ్యవస్థీకరణకు శ్రీకారం చుట్టారు. వ్యయాల్ని తగ్గించేందుకు వేల సంఖ్యలో ఉద్యోగులకు ఉద్వాసన పలకడంతోపాటు జర్మనీ, పోలెండ్‌లో ప్రాజెక్టుల విస్తరణ ప్రణాళికకు స్వస్తి పలికారు. ప్రముఖ చిప్ మేకర్ ఇంటెల్ భారీగా లేఆఫ్స్‌కు సిద్ధమవుతోంది. ఈ మారు ఏకంగా 25 వేల మందిని తొలగించేందుకు సిద్ధమవుతున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఏప్రిల్ 2025 నుంచి ఇప్పటి వరకూ ఇంటెల్ 15 శాతం మంది (15 వేలు) ఉద్యోగులను తొలగించింది. గతేడాది కూడా 15 వేల మంది ఉద్యోగులను సాగనంపింది. ఇక లేఆఫ్స్ తప్పవని ఇంటెల్ ఇటీవల రెండో త్రైమాసిక ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా ప్రకటించింది. సంస్థ క్లిష్టపరిస్థితుల్లో ఉన్న విషయాన్ని సీఈఓ లిప్ బూ టాన్ ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. సంస్థలో కార్యకలాపాలు మరింత సులభతరం చేసేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి దశలో బాధ్యతాయుత వైఖరిని పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో ఇంటెల్ ఖర్చులను తగ్గించుకునేందుకు పలు చర్యలు చేపడుతోంది. జర్మనీ, పోలాండ్‌లో కొత్త ఫ్యాక్టరీ నిర్మాణాల ప్రణాళికలను పక్కన పెట్టింది. అమెరికాలోని ఓహాయో రాష్ట్రంలో మొదలెట్టిన నిర్మాణాల కార్యకలాపాలు కూడా మందకొడిగా సాగుతున్నాయి. మరోవైపు, కోస్టారికాలోని కార్యకలాపాలను మలేషియా, వియత్నాంలకు బదిలీ చేసింది. నిర్వహణ ఖర్చులు తగ్గించుకుని, ఉత్పాదకత పెంచేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్టు ఇంటెల్ పేర్కొంది. ఈ ఏడాది వార్షిక నిర్వహణ ఖర్చులను 17 బిలియన్ డాలర్లకు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్టు సంస్థ ఏప్రిల్‌లో పేర్కొంది. వచ్చే ఏడాదికి ఖర్చులను 16 బలియన్ డాలర్లకు తగ్గిస్తామని వెల్లడిరచింది. ఈ దిశగా మంచి పురోగతి సాధిస్తున్నట్టు కూడా ఇంటెల్ గురువారం పేర్కొంది. ఇటీవల వెల్లడిరచిన త్రైమాసిక ఫలితాల్లో ఇంటెల్ 2.9 బిలియన్ డాలర్ల నష్టాలు చవిచూసింది. ఆదాయం మాత్రం 12.9 బిలియన్ డాలర్ల వద్దే ఉండిపోయింది. అయితే, ఈ త్రైమాసికంలో ఆదాయం 13.6 బిలియన్ డాలర్ల వరకూ ఉండొచ్చని సంస్థ అంచనా వేస్తోంది.

# రెండు సెషన్లలో రూ.8.67 లక్షల కోట్లు ఆవిరి




ప్రపంచ మార్కెట్ల నుంచి అందిన బలహీన సంకేతాలతో స్టాక్ మార్కెట్ వరుసగా రెండో రోజు భారీ పతనాన్ని నమోదు చేసింది. ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లలో అమ్మకాలు, విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు మార్కెట్‌ను శుక్రవారం కుంగదీశాయి. ఫలితంగా సెన్సెక్స్ 721.08 పాయింట్లు నష్టపోయి 81,463.09 వద్ద ముగిసింది. ఇది నెల రోజుల కనిష్ఠ స్థాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 786.48 పాయింట్ల నష్టంతో 81,397.69 స్థాయికి దిగజారింది. నిఫ్టీ కూడా 225.10 పాయింట్ల నష్టంతో 24,837 వద్ద ముగిసింది. రెండు సెషన్లలో సెన్సెక్స్ 1263.55 పాయింట్లు నష్టపోయింది. దీంతో బీఎసఈలో లిస్టింగ్ అయిన కంపెనీల మార్కెట్ విలువ రూ.8,67,406.75 కోట్లు దిగజారి రూ.4,51,67,858.16 కోట్ల వద్ద స్థిరపడిరది. కాగా వారం మొత్తం మీద సెన్సెక్స్ 294.64 పాయింట్లు, నిఫ్టీ 131.4 పాయింట్లు నష్టపోయాయి. స్టాక్ ఎక్స్ఛేంజిల వద్ద ఉన్న గణాంకాల ప్రకారం శుక్రవారం విదేశీ ఇన్వెస్టర్లు రూ.1979.96 కోట్ల విలువ గల షేర్లు విక్రయించారు. ఆసియా, యూరోపియన్ మార్కెట్లలో బలహీన ట్రెండ్, నిరుత్సాహపూరితమైన కార్పొరేట్ ఫలితాలు ఇన్వెస్టర్ సెంటిమెంట్‌ను బలహీనపరిచాయని విశ్లేషకులంటున్నారు. లార్జ్‌క్యాప్ షేర్ల అధిక విలువలు, ఎఫ్‌పీఐల వద్ద ఉన్న షార్ట్ పొజిషన్లు మార్కెట్లో ఒత్తిడిని పెంచాయని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ అన్నారు. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి అమెరికన్ డాలర్ మారకంలో మరో 12 పైసలు దిగజారి 86.52 వద్ద ముగిసింది. విదేశీ నిధుల తరలింపు, అమెరికన్ కరెన్సీ బలం పుంజుకోవడం ఇందుకు దోహదపడ్డాయి. ఈ నెల 18వ తేదీతో ముగిసిన వారంలో విదేశీ మారకం నిల్వలు 118.3 కోట్ల డాలర్ల మేరకు దిగజారి 68,548.9 కోట్ల డాలర్ల వద్ద స్థిరపడ్డాయి.

ఎన్ఎస్‌డీఎల్ షేరు ధర శ్రేణి రూ.760800 : ఐపీఓకు రానున్న నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ షేరు ధర శ్రేణిని రూ.760 800గా నిర్ణయించింది. ఈ ఇష్యూ ద్వారా రూ.4011 కోట్లు సేకరించాలన్నది కంపెనీ లక్ష్యం. ఇష్యూ వచ్చే బుధవారం ప్రారంభమై శుక్రవారం ముగుస్తుంది. జీఎన్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇష్యూ సూపర్ హిట్ : జీఎన్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇష్యూ సూపర్ డూపర్ హిట్ అయింది. శుక్రవారం ఇష్యూ ముగిసే సమయానికి 146.90 రెట్ల అధిక బిడ్లు దాఖలయ్యాయి. రూ.460.43 కోట్ల సమీకరణ లక్ష్యంగా కంపెనీ రంగంలోకి దిగింది. మొత్తం 1,41,88,644 ఈక్విటీలు జారీ చేయగా 208,43,32,446 బిడ్లు దాఖలయ్యాయి. రిటైల్ ఇన్వెస్టర్ల విభాగం 45.32 రెట్ల అధిక సబ్‌స్క్రిప్షన్ సాధించింది.

# రెపో కోతకు ప్రస్తుత ధరలే కొలమానం కాదు

- **ద్రవ్యోల్బణం, వృద్ధి ధోరణుల ఆధారంగానే నిర్ణయం**
- **ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టీకరణ**



గత నెలలో వినియోగదారుల ధరల సూచీ ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం ఆరేళ్లకు పైగా కనిష్ఠ స్థాయి 2.1 శాతానికి జారుకున్న నేపథ్యంలో ఆర్‌బీఐ కీలక రెపోరేట్లను మరింత తగ్గించవచ్చన్న ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇందుకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశా రు. ప్రస్తుత గణాంకాలు మాత్రమే రెపోరేటు గమనాన్ని ప్రభావితం చేయలేవని.. ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధిపై భవిష్యత్ దృక్పథం ఆధారంగా వడ్డీరేట్ల తగ్గింపుపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. వచ్చే 12 నెలల వరకు ద్రవ్యోల్బణ సూచీ గమనం ఎలా ఉండవచ్చన్న అంచనాలను ఇందుకు పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. నాలుగో త్రైమాసికంలో రిటైల్ ద్రవ్యోల్బణ సూచీ మళ్లీ 4.4 శాతానికి పెరగవచ్చన్న అంచనాలున్నాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయితే, ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుత పరిణామాలను బట్టి చూస్తే, నాలుగో త్రైమాసిక ద్రవ్యోల్బణ అంచనాను మరింత తగ్గించే అవకాశాలున్నాయని అన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఆర్‌బీఐ రెపో రేటును 1 శాతం తగ్గించింది. దాంతో రెపో 5.50 శాతానికి దిగివచ్చింది. ముంబై లో శుక్రవారం జరిగిన ఓ సదస్సులో పాల్గొన్న మల్హోత్రా ప్రస్తావించిన మరిన్ని విషయాలు.. ఈ ఏడాదిలో జూన్ వరకు బ్యాంక్‌ల రుణరేట్లు 0.50 శాతం వరకు తగ్గాయి. అప్పటివరకు ఆర్‌బీఐ అర శాతం రెపో తగ్గింపు ప్రయోజనాన్ని బ్యాంక్‌లు కస్టమర్లకు దాదాపుగా బదిలీ చేశాయి. కాగా, ఈ జూన్ 6న ఆర్‌బీఐ రెపోరేటును మరో 0.50 శాతం తగ్గించింది. ఆర్‌బీఐ రెపో తగ్గింపు వ్యవస్థలో ఆస్తుల బుడగకు (అసెట్ బబుల్) దారితీయదు. ఆర్థిక వృద్ధికి మద్దతిచ్చేందుకు రెపో తగ్గింపుతోపాటు ఆర్‌బీఐ అమ్ములపొదిలో ఇతర అస్త్రాలూ ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్‌ల రుణ వృద్ధి 12.1 శాతంగా ఉంది. దశాబ్ది సగటు 10 శాతం కంటే మెరుగ్గానే ఉంది. అయితే, ఈ ఆర్థిక సంవత్సరంలో (202526) రుణ వృద్ధి 9 శాతానికి పరిమితం కావచ్చు.

యూకేతో ఎఫ్‌టీఏ భారత్‌కు మేలే.. : యునైటెడ్ కింగ్‌డమ్(యూకే)భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని(ఎఫ్‌టీఏ) ఆర్‌బీఐ గవర్నర్ స్వాగతించారు. యూకేతో ఎఫ్‌టీఏ దేశంలోని పలు రంగాల వృద్ధికి తోడ్పడనుందన్నారు. భారత్ మరిన్ని దేశాలతో ఎఫ్‌టీఏలు కుదుర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం చర్చలు తుది దశకు చేరుకున్నాయన్నా



# టెక్స్‌టైల్‌రంగంలో పెట్టుబడులు పెట్టండి

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే టెక్స్‌టైల్ రంగం అభివృద్ధికి తెలంగాణలో అపార అవకాశాలు ఉన్నాయని, ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం సచివాలయంలో తైవాన్ టెక్స్‌టైల్ ఫెడరేషన్ (టీటీఎఫ్) అధ్యక్షుడు జస్టిన్ వాంగ్ నేతృత్వంలో 11 మంది ప్రతినిధుల బృందం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వల్పకాలంలోనే టెక్స్‌టైల్ రంగంలో ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఎదిగిందని, రాష్ట్ర పారిశ్రామిక జీఎస్‌వీఏ 2024 25లో రూ.2.77 లక్షల కోట్లుగా ఉందని చెప్పారు. ఇందులో టెక్స్‌టైల్ రంగం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.

# హైదరాబాద్‌లో బైండ్జ్ మరో డెలివరీ సెంటర్

ప్రముఖ ఫైనాన్షియల్ కన్సల్టింగ్ సంస్థ బైండ్జ్.. భారత్‌లో తమ కార్యకలాపాల విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో తమ రెండో డెలివరీ సెంటర్‌ను ప్రారంభించింది. ఆఫ్‌షోర్ ఫైనాన్షియల్ అడ్వైజరీ, క్రైంప్లైయెన్స సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొన్ని ఇక్కడ మరో సెంటర్‌ను నెలకొల్పినట్టు కంపెనీ ఎండీ, సీఈవో శిరీష్ కొరడా తెలిపారు. జాతీయ వృద్ధితోపాటు ప్రపంచస్థాయిలో కొనసాగుతున్న ప్రయాణంలో మరో కీలక మైలురాయిగా నిలుస్తున్నదన్నారు. నగరంలో అద్భుతమైన నైపుణ్యాలు కలిగిన సిబ్బంది ఉండటంతోపాటు బలమైన మౌలిక సదుపాయాలు, వ్యూహాత్మక కనెక్టివిటీతో మా భవిష్యత్తు వృద్ధికి తోడ్పడే కీలక అంశాలని ఆయన పేర్కొన్నారు.







Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in